సమగ్ర సమాచార పత్రిక
# ముద్ర
www.mudranews.in
హైదరాబాద్
శుక్రవారం, 22.05.2026
www.mudranews.in | @mudranews
సంపుటి:13 సంచిక: 210
పేజీలు: 08 వెల: రూ. 5

# పొలిటికల్ తుఫాన్

**పాలిటిక్స్‌ను షేక్ చేస్తున్న 'కాక్రోచ్ జనతా పార్టీ'**

- కేవలం 48 గంటల్లోనే 66 లక్షల ఇన్‌స్టా ఫాలోవర్లు!
- బొద్దింకల పార్టీతో దేశ రాజకీయాల్లో కలకలం..!
- సుప్రీంకోర్టు వ్యాఖ్యలతో పుట్టిన కొత్త రాజకీయ ఉద్యమం
- సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తున్న కాక్రోచ్ జనతా పార్టీ
- యువత కోసం కొత్త వేదికా..? లేక సెటైరికల్ రాజకీయ తుఫానా..?

04




## అంతర్వాహినికి పుష్కరోత్సవం

**సరస్వతీ నది అంత్య పుష్కరాలు ప్రారంభం**



**ముద్ర, తెలంగాణ బ్యూరో:** తెలంగాణలోని కాళేశ్వరం మరోసారి భక్తిజన సంద్రంగా మారింది. గోదావరి త్రివేణి సంగమం వద్ద సరస్వతి అంత్య పుష్కరాలు గురువారం తెల్లవారుజామున వేద మంత్రోచ్చారణల మధ్య ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 5.43 గంటల పవిత్ర ముహూర్తంలో కంచి మిగతా 02లో

- తొలి పుష్కర స్నానం ఆచరించిన కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి
- పాల్గొన్న ఐటీ, దేవాదాయ శాఖ మంత్రులు శ్రీధర్ బాబు, కొండా సురేఖ
- జ్ఞాన సరస్వతీ కరుణా కటాక్షం కోసం వెల్లు వెత్తిన భక్తజనం

## ఒకే వేదికపై మెగా బ్రదర్స్



**మెగా 15 ప్రారంభోత్సవంలో చిరు, నాగబాబు, పవన్ కలయిక**

- వైరల్ అవుతున్న ఫొటోలు,
- మెగాభిమానుల్లో ఆనందాలు
- ట్రెడిషనల్ లుక్ లో అన్నదమ్ములు, జోష్ మెగా ఫ్యాన్స్

04

## రాష్ట్రానికి రూ.5681 కోట్ల

# యూసీఎఫ్ నిధులు

**3 ప్రతిపాదనలకు ఆమోదం తెలిపిన కేంద్రం**

- వరంగల్ కు రూ.4674 కోట్లు, కరీంనగర్ కు రూ.840 కోట్లు,
- ఖమ్మం కరీంనగర్ కారిడార్ డిజిటల్ గవర్నెన్స్ కు రూ.166 కోట్లకు ఆమోదం
- కేంద్ర, రాష్ట్రాల వాటా 50 శాతం
- మిగిలిన 50 శాతం హడ్కో రుణం ద్వారా సేకరణ
- తొలుత యూసీఎఫ్ జాబితాలోనే లేని కరీంనగర్
- పట్టుపట్టి సాధించుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్

**ముద్ర, తెలంగాణ బ్యూరో :** తెలంగాణ, ఏపీసహా దేశవ్యాప్తంగా 6 రాష్ట్రాలు యూసీఎఫ్ కింద 17 ప్రాజెక్టుల కోసం కేంద్రానికి ప్రతిపాదనలు పంపాయి. ఈ ప్రాజెక్టుల విలువ మొత్తం రూ.14,867.88 కోట్లు. వీటికి కేంద్రం ఆమోదం తెలిపింది. తెలంగాణ విషయానికొస్తే.. 3 ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వం పంపగా వాటికి ఆమోదం తెలిపింది. వీటిలో 1.ఖమ్మం– వరంగల్– కరీంనగర్ కారిడార్, 2.వరంగల్ మురుగునీటి ఆధునీకరణ, 3. కరీంనగర్ మోడల్ రోడ్లు, స్కై వాక్, ఫుట్ ఓవర్ బ్రిడ్జి, నాన్ మోటరైజ్డ్ మిగతా 02లో






# కార్మికుల వేతనాలు పెంపు

- జూన్ నుంచి అమలు!
- కొత్త వేతన సవరణకు ఆమోదం
- భగీరథ్‌ను పోలీసులే అరెస్టు చేశారు
- బీఆర్ఎస్ నేతలే తీర్పు ఇస్తున్నారు..
- సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటనలు

**తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం**

**ముద్ర, తెలంగాణ బ్యూరో** తెలంగాణలో కార్మికులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. నాలుగు విభాగాలుగా కార్మికులను విభజించి కనీస వేతనాల నిర్ణయాన్ని అమలు చేస్తున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. కొత్తగా అమలు చేయనున్న కనీస వేతన సవరణ జూన్ నుంచి అమలులోకి వస్తుందన్నారు. కనీస వేతన పెంపుపై వేసిన కేబినెట్ సబ్ కమిటీ సిఫార్సు మేరకు నిర్ణయం తీసుకున్నామని రేవంత్ రెడ్డి వెల్లడించారు. కార్మికులను నాలుగు కేటగిరీలుగా విభజించారు. అన్‌స్కిల్డ్, సెమీ స్కిల్డ్, స్కిల్డ్, హై స్కిల్డ్ అని విభజించారు. రాష్ట్రాన్ని 3 జోన్లుగా విభజించి ఈ కేటగిరి జీతాలను అమలు చేయనున్నట్టు తెలిపారు.

**జోన్ ల వారీగా..**

మొదటి జోన్‌లో మున్సిపల్ కార్పొరేషన్లు, రెండో జోన్‌లో మున్సిపాలిటీలు, మూడో జోన్‌లో గ్రామీణ ప్రాంతాలు ఉంచారు. జోన్–1లో ఉన్న మొదటి కేటగిరి అంటే అన్‌స్కిల్డ్ కార్మికుల కనీసన వేతనం 12, 750 నుంచి 16 వేలకు పెంచారు. మొదటి జోన్‌లోనే సెమీ స్కిల్డ్ కార్మికుల వేతనం 13, 592 నుంచి 17 వేలకు, స్కిల్డ్ కార్మికుల శాలరీని 13, 772 నుంచి 18, 500 రూపాయలకు, హై స్కిల్డ్ కార్మికులకు 14, 607 నుంచి 20 వేలకు పెంచారు.

**వైట్ కాలర్ జాబ్స్‌కే రిస్క్, బ్లూకాలర్ జాబ్స్‌కి కాదు: రేవంత్ రెడ్డి**

వైట్ కాలర్ జాబ్స్‌కు ప్రమాదం ఉందేమో కానీ బ్లూ కాలర్ జాబ్స్‌కు ఎలాంటి ముప్పు లేదన్నారు రేవంత్ రెడ్డి. అందుకే ఇలాంటి నైపుణ్యాలు పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్టు వెల్లడించారు. అవసరమైన ప్రోత్సహాకాలు అందిస్తున్నామని , విదేశాల్లో కూడా వారికి మంచి డిమాండ్ ఉందని చెప్పుకొచ్చారు. అలాంటి వారికి రెండు లక్షల వేతనంతో జర్మనీ, జపాన్, సింగపూర్ లాంటి దేశాల్లో ఉద్యోగాలు లభిస్తున్నాయని తెలిపారు. నైపుణ్యం ఉన్న వారు కావాలని చాలా దేశాలు సంప్రదిస్తున్నాయని అలాంటి ప్రయత్నాల్లోనే ప్రభుత్వం ఉందని వివరించారు.

**భగీరథ్‌ను పోలీసులే అరెస్టు చేశారు: రేవంత్ రెడ్డి**

బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌ను పోలీసులే పోక్సో కేసులో అరెస్టు చేశారని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. వాహనాలు తనిఖీ చేస్తుంటే పట్టుకున్నట్టు చెప్పారన్నారు. పోలీసుల సమాచారాన్నే తాను నమ్ముతానని రేవంత్ తెలిపారు. అప్పా జంక్షన్‌లో బండి భగీరథ్‌ను పట్టుకుంటే సరెండర్ చేస్తున్నట్టు సంజయ్ ఎలా ప్రకటిస్తారని ప్రశ్నించారు. మిగతా 02లో

## మీ పాలనకు రోజులు దగ్గరపడ్డాయి

**సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగలేఖ**



- బీఆర్ఎస్ హయాంలో సంబురంగా సాగిన సాగును కష్టాల కడలిలో ముంచెత్తారు
- మీ దద్దమ్మ పాలనపై రైతుల్లో తిరుగుబాటు మొదలైంది
- ఈ నెల 23న కేబినెట్ సమావేశంలోనైనా రైతు సమస్యలపై చర్చించాలి

03

## సింగరేణికి సిరులు

**సోలార్ ఎనర్జీ నిల్వతో ఆర్థిక ప్రయోజనం**




- మిగులు సోలార్ విద్యుత్ కు విలువ తెచ్చిన సింగరేణి
- మిగులు సోలార్ విద్యుత్ను నిల్వ చేస్తున్న బీఈఎస్ఎస్
- ప్రభుత్వ ఆదేశంతో రాష్ట్రంలోనే అతిపెద్ద ప్రాజెక్టు సింగరేణిలో
- నాలుగు నెలల్లోనే సత్ఫలితాలు
- బీఈఎస్ఎస్ తో రూ.26 లక్షల ఆదా

03

## అబద్ధాలు రాజకీయాలకు బీఆర్ఎస్ పెట్టింది పేరు

**కేటీఆర్‌పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపాటు**

- రైతులు మరణించారన్నది ముమ్మాటికీ అవాస్తవం
- ఇది రైతు పక్షపాత ప్రభుత్వం

04

## ట్రిపుల్-ఆర్


**రెండు ప్యాకేజీలుగా మార్పు**

# ఉత్తర భాగానికి టెండర్లు

**రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తరభాగం పనులపై అప్డేట్**

**మొత్తం 161.518 కిలోమీటర్లు ఆరు వరుసలుగా**

**ముద్ర, తెలంగాణ బ్యూరో:** రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగం పనులపై కీలక అప్డేట్ వచ్చింది. ఈ పనులకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వగా.. 2 ప్యాకేజీలతో బిడ్ల దాఖలుకు టెండర్ల ఆహ్వానించారు. ప్యాకేజీ–1లో గిర్మాపూర్ నుంచి ప్రజ్ఞాపూర్ వరకు.. ప్యాకేజీ–2లో ప్రజ్ఞాపూర్ నుంచి తంగడ్‌పల్లి వరకు ఉంటుంది. ఈ రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగం 161 కిలోమీటర్లు, మిగతా 02లో




## రాజీవ్ స్ఫూర్తితో ప్రజాపాలన

- దేశానికి సాంకేతిక విప్లవం తెచ్చింది ఆయనే
- రాజీవ్ సేవలను స్మరించుకున్న సీఎం రేవంత్

02






## స్త్రీ శక్తి థీమ్‌తో మహానాడు-2026

- 20 తీర్మానాలను చేపట్టాలని టీడీపీ పొలిట్ బ్యూరోలో నిర్ణయం
- పండుగలా మహానాడు నిర్వహించాలన్న టీడీపీ అధినేత

04

**ఇదీ AI ముద్ర**




సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
శుక్రవారం 22.05.2026
www.mudranews.in | @mudranews



## ఫ్రిజ్ నీళ్లకు దూరంగా ఉండండి



ఫ్రిజ్‌లోని అతి చల్లని నీటిని క్రమం తప్పకుండా తాగడం ఆరోగ్యానికి చాలా హానికరం. ఇది శరీర అంతర్గత ఉష్ణోగ్రతను దెబ్బతీసి అనేక సమస్యలకు దారితీస్తుంది.




# ట్రిపుల్-ఆర్ ఉత్తర భాగానికి టెండర్లు

(మొదటి పేజీ తరువాయి)

ఆరు వరుసలుగా ప్లాన్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం కేంద్రం సహకారంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంలో కీలక ముందడుగుపడింది. కేంద్రం ఆర్ఆర్ఆర్ ఉత్తరభాగం పనులకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. 5 ప్యాకేజీలను 2 ప్యాకేజీలుగా కుదించి వేర్వేరుగా ఎన్‌హెచ్ఏఐ టెండర్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ రీజినల్ రింగ్ రోడ్డు మొత్తం 161.518 కిలోమీటర్లు ఆరు వరుసలుగా రూ.9,362.4 కోట్లతో అభివృద్ధి చేయనున్నారు. ఈ రీజినల్ రింగ్ రోడ్డు టెండర్లకు సంబంధించి జులై 7వ తేదీ ఉదయం 11 గంటల వరకు గడువు ఉంది. ఆలోపు ఆన్‌లైన్‌లో బిడ్‌లను సమర్పించాలని అధికారులు సూచించారు. ఆ మరుసటి రోజు (జులై 8)న బిడ్‌లు తెరుస్తారు. డిజైన్, బిల్ట్, ఆపరేట్ అండ్ ట్రాన్స్‌ఫర్ ప్రాతిపదికన ఈ ఆర్ఆర్ఆర్ పనులు చేపట్టాల్సి ఉంటుందని ఎన్‌హెచ్ఏఐ నోటిఫికేషన్‌లో తెలిపింది.

ఈ ఆర్ఆర్ఆర్ సంగారెడ్డి జిల్లా గిర్మాపూర్‌లో మొదలై.. యాదాద్రి భువనగిరి జిల్లా తంగడ్‌పల్లి దగ్గర ముగుస్తుంది. ప్యాకేజీ 1లో 83.518 కిలోమీటర్లు పొడవున సంగారెడ్డి జిల్లా గిర్మాపూర్ నుంచి సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ వరకు రూ.4,918.71 కోట్లు వ్యయంగా అంచనా వేస్తున్నారు. ప్యాకేజీ 2లో మొత్తం 78 కిలోమీటర్లు కాగా.. రూ.4,443.69 కోట్లు అవుతుందని అంచనా వేశారు. ఇప్పటికే ప్యాకేజీ-1, ప్యాకేజీ-2లో భూమిని సేకరించారు. ఈ RRRలో 9చోట్ల నేషనల్ హైవేలు, స్టేట్ హైవేలు కనెక్ట్ అవుతాయి. 9 టోల్‌ప్లాజాలు, 44 పెద్ద బ్రిడ్జిలు, 127 చిన్న బ్రిడ్జిలు, 44 అండర్ పాస్‌లు, 4 ఆర్వోబీలు రానున్నాయి.

గత రెండేళ్లుగా ఆర్ఆర్ఆట్ ఉత్తర భాగం పనులు వాయిదాపడుతున్నాయి. 2024 డిసెంబర్‌లో రీజినల్ రింగ్ రోడ్డును 4 వరుసలుగా ఐదు ప్యాకేజీలలో నిర్మించేందుకు టెండర్ నోటిఫికేషన్ విడుదల చేశారు. వాస్తవానికి ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం పనులకు సంబంధించి గతేడాది నవంబరు నెలలో ఆరు వరుసలుగా ఐదు ప్యాకేజీలుగా విభజించి ఎన్‌హెచ్ఏఐ టెండర్లు పిలిచిన సంగతి తెలిసిందే. కానీ కొన్ని కారణాలతో బిడ్‌లు దాఖలు కాలేదు. ఎన్‌హెచ్ఏఐ ఈ ఏడాది ఫిబ్రవరిలో రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తరభాగం పనులను రెండు ప్యాకేజీలకు కుదించింది. అలాగే ఆర్ఆర్ఆర్‌కు ఎన్‌హెచ్-161ఏఏ నంబరు కూడా కేటాయించారు. తాజాగా రెండు ప్యాకేజీలుగా మార్చి నోటిఫికేషన్ కూడా ఇచ్చారు. ఈ బిడ్‌లు తెరిచిన టెండర్ ఖరారు చేసిన తర్వాత లెటర్ ఆఫ్ అగ్రిమెంట్ అందిన మూడేళ్లలో పనులను పూర్తి చేయాల్సి ఉంటుంది. అన్నీ కుదిరితే 2029నాటికి ఆర్ఆర్ఆర్ ఉత్తరభాగం అందుబాటులోకి వస్తుందని భావిస్తున్నారు. మొత్తం మీద ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న రీజినల్ రింగ్ రోడ్డుకు సంబంధించి టెండర్ల ప్రక్రియ మొదలైంది.

# రాష్ట్రానికి రూ.5681 కోట్ల యూసీఎఫ్ నిధులు

(మొదటి పేజీ తరువాయి)

ట్రాన్స్ పోర్ట్ (మోటార్, ఇంధనం ఉపయోగించే రవాణా వాహనాలు) వంటివి ఉన్నాయి. ఈ మూడు ప్రాజెక్టుల విలువ మొత్తం రూ. 5681.04 కోట్లు. ఇందులో కేంద్రం 25 శాతం నిధులను ఇవ్వనుంది. అందులో భాగంగా రూ.1420.26 కోట్లను విడుదల చేసింది. అట్లాగే రాష్ట్ర ప్రభుత్వం సైతం తన వాటాగా 25 శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా, మిగిలిన మొత్తాన్ని హడ్కో రుణం రూపంలో కేంద్రం నిధులను సమకూర్చనుంది. ఈ మేరకు కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిత్వశాఖ కార్యదర్శి హీరాలాల్ మిశ్రా నుండి తాజాగా రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ అందింది.

తొలుత రాష్ట్ర ప్రభుత్వం పంపిన యూసీఎఫ్ ప్రతిపాదనల జాబితాలో కరీంనగర్ లేదు. వరంగల్ కార్పొరేషన్ ప్రతిపాదనలను మాత్రమే యూసీఎఫ్ స్కీంలో చేర్చారు. ఖమ్మం – వరంగల్ – కరీంనగర్ కారిడార్ ను కూడా ఈ స్కీంలో చేర్చారు. అందులో భాగంగా ఆయా ప్రతిపాదనలకు సంబంధించి డీపీఆర్ (సమగ్ర ప్రాజెక్టు నివేదిక)ను కూడా కేంద్రానికి పంపారు. ఈ విషయం తెలుసుకున్న కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ను సైతం యూసీఎఫ్ జాబితాలో చేర్చాల్సిందేనని పట్టుపట్టారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కరీంనగర్ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్న వెంటనే కరీంనగర్ అభివృద్ధి, ఆధునీకరణ లో భాగంగా చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ఆగమేఘాల మీద ప్రతిపాదనలు రూపొందించి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్రానికి పంపారు. ఇదే అంశంపై ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ లను కలిసి ఈ ప్రతిపాదనలను ఆమోదించాలని కోరారు.






పలుమార్లు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతోనూ చర్చించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కరీంనగర్ ప్రతిపాదనలను ఆమోదించాలంటూ పట్టుపట్టారు. బండి సంజయ్ పట్టుదల నేపథ్యంలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ ఆదేశాల మేరకు తెలంగాణ నుండి వచ్చిన 3 ప్రతిపాదనలకు యూసీఎఫ్ నేషనల్ అపెక్స్ కమిటీ ఆమోదం తెలిపింది.

ఈ నేపథ్యంలో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు నిధుల వరద రానుంది. యూసీఎఫ్ స్కీం ద్వారా రానున్న రూ.840 కోట్ల నిధులతో కరీంనగర్ లో స్కై వాక్ లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జీలు, మోడల్ రోడ్లను నిర్మించనున్నారు. డ్రైయిన్లను పునరుద్దరించనున్నారు. వరద నీటి నివారణ చర్యలకు సంబంధించిన కార్యక్రమాలను అమలు చేయనున్నారు. మొత్తంగా ఈ నిధులు సద్వినియోగమైతే కరీంనగర్ రూపురేఖలే మారబోతున్నాయి. హైదరాబాద్ తరువాత అధునాతన సౌకర్యాలతో కరీంనగర్ సుందర నగరం కానుంది.

# అంతర్వాహినికి పుష్కరోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

కామ కోటి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి పుష్కర స్నానం ఆచరించి పుష్కరాలను శాస్త్రోక్తంగా ప్రారంభించారు. ఈ వేడుకల్లో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మే 21 నుంచి జూన్ 1 వరకు మొత్తం 12 రోజుల పాటు ఈ సరస్వతి అంత్య పుష్కరాలు కొనసాగనున్నాయి. పుష్కరాల సందర్భంగా ప్రతిరోజూ వివిధ పీఠాధిపతులు, స్వామీజీలు పుణ్యస్నానాలు ఆచరించనుండగా, ప్రత్యేక హోమాలు, యాగాలు, వేద పారాయణాలు నిర్వహించనున్నారు. సాయంత్రం వేళల్లో భక్తులను అలరించేలా సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశారు. మహా గణపతి హోమంతో ప్రారంభమైన ఈ ఆధ్యాత్మిక వేడుకలు జూన్ 1న లఘు చండి మహా పూర్ణాహుతితో ముగియనున్నాయని పండితులు తెలిపారు.

పుష్కరాల సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు కాళేశ్వరం చేరుకుంటున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసింది. పుష్కర ఘాట్‌ల వద్ద భద్రతా ఏర్పాట్లు, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సదుపాయాలు, వైద్య సేవలు, ప్రత్యేక అంబులెన్సులు, రవాణా సౌకర్యాలు కల్పించారు. భక్తులు సురక్షితంగా పుణ్యస్నానాలు ఆచరించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.



పుష్కర స్నానాల అనంతరం భక్తులు ప్రసిద్ధ శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి ఆలయంను దర్శించుకుంటున్నారు. భక్తుల కోసం ఆలయ కమిటీ ప్రత్యేక క్యూలైన్లు, దర్శన ఏర్పాట్లు చేసింది. పలు ధార్మిక సంస్థలు ఉచిత అన్నప్రసాద వితరణ చేపట్టగా, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని చలువ పందిళ్లు కూడా ఏర్పాటు చేశారు.

### కాళేశ్వరం ఆలయ విశిష్టతలు

భారతదేశంలో ఎక్కడా లేనివిధంగా ఒకే పానవట్టంపై యముడు అయిన కాళేశ్వరుడు, శివుడు అయిన ముక్తేశ్వరుడు కొలువై ఉండటం ఈ ఆలయ ప్రధాన ప్రత్యేకత. ఇక్కడ భక్తులు ముందుగా కాళేశ్వరునికి పూజలు చేసి, అనంతరం ముక్తేశ్వరుని దర్శించుకోవడం ఆనవాయితీగా కొనసాగుతోంది.

అలాగే ముక్తేశ్వర లింగం పైభాగంలో ఉన్న రెండు చిన్న రంధ్రాలు భక్తులను ఆశ్చర్యానికి గురిచేస్తాయి. ఎంత నీటితో అభిషేకం చేసినా ఆ నీరు అందులోనే ఇంకిపోవడం విశేషంగా భావిస్తారు. మరో ప్రత్యేకతగా ఆలయంలోని 'యమకోణం' అనే చిన్న సందు గుండా వెళ్లడం ద్వారా పాపాలు తొలగిపోతాయని, మృత్యుభయం దూరమవుతుందని భక్తుల నమ్మకం.

ఈ నేపథ్యంలో కాళేశ్వరం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడుతోంది. రాష్ట్ర నలుమూలల నుంచి మాత్రమే కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్దఎత్తున తరలివస్తుండటంతో పుష్కర ప్రాంతం భక్తిరసంతో నిండిపోయింది.

# కార్మికుల వేతనాలు పెంపు

(మొదటి పేజీ తరువాయి)

ఫిర్యాదు అందిన వెంటనే పోలీసులు చట్టం ప్రకారం పని చేశారని అన్నారు. బాలిక తల్లి ఫిర్యాదు చేయడానికి ముందే కరీంనగర్‌లో ఆ బాలికపై కేసు నమోదు అయ్యిందని గుర్తు చేశారు. అందులో ఆమెను మేజర్‌గా పేర్కొనడంతో ఇక్కడ ఆమె తాను మైనర్ అని చెప్పడంతో వివాదం ఏర్పడిందని అన్నారు. ఈ టైంలోనే ప్రధానమంత్రి హైదరాబాద్ పర్యటనలో ఉన్నారన్నారు. పీఎం బందోబస్తులో పోలీసులు ఉన్నందున బాలిక ఆమె మేజరా మైనరా అని నిర్ధారించుకోవడానికి టైం పట్టిందని వివరించారు. అంతే తప్ప విచారణలో ఎవరి జోక్యం లేదని స్పష్టం చేశారు. కేసు విచారణ జరుగుతుండగానే బీఆర్ఎస్ నేతలు తీర్పు ఇచ్చేస్తున్నారని రేవంత్ మండిపడ్డారు. బాలిక ఫొటోలు వీడియోలను బయటపెట్టి ఆమె కుటుంబానికి క్షోభ కలిగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ అండ్ కో ఆర్గనైజ్డ్ క్రైమ్‌కు పాల్పడుతున్నారన్నారు.




# మెలోడీ మీమ్ ట్రెండ్.. తపాలా శాఖ నుంచి ట్రెండీ పోస్ట్

**ముద్ర డెస్క్:**

ప్రధాని మోదీ –ఇటలీ ప్రధాని మెలోనీల స్నేహానికి గుర్తుగా వాడుతున్న పదం 'మెలోడీ'. మోదీ మెలోనీకి మెలోడీ టాఫీలు ఇచ్చిన వీడియో కూడా నిన్నటి నుంచి సామాజిక మాధ్యమాల్లో తెగ చక్కర్లు కొడుతోంది. దీనిపై సామాజిక మాధ్యమాల్లో విపరీతంగా మీమ్స్ వస్తున్నాయి. తాజాగా ఇండియా పోస్టు కూడా ఈ బజ్‌లో భాగమైంది. తన #24 స్పీడ్ పోస్టు (సేవల ప్రచారం కోసం 'మెలోడీ' మీమ్‌ను వాడుకుంది. మెలోడీ టాఫీల ప్యాకెట్‌ను 'దీన్ని మరుసటి రోజు కల్లా ఆమెకు ఎలా డెలివరీ చేయాలి?' అంటూ ఒక పోస్టర్.. తర్వాతి రోజు చేరవేయడానికి '#24 స్పీడ్ పోస్ట్ ఉందిగా!' అంటూ మరో పోస్టర్‌ను ఇండియా పోస్ట్ తన అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది.






# రాజీవ్ స్ఫూర్తితో ప్రజాపాలన

**దేశానికి సాంకేతిక విప్లవం తెచ్చింది ఆయనే**
**మహిళా రిజర్వేషన్ల సృష్టి కర్తకూడా..**
**రాజీవ్ సేవలను స్మరించుకున్న సీఎం రేవంత్**

**ముద్ర, తెలంగాణ బ్యూరో :**

మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ స్ఫూర్తితో తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం రాష్ట్ర సచివాలయం ఎదురుగా ఉన్న ఆ మహానేత విగ్రహానికి ముఖ్యమంత్రి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేశానికి రాజీవ్ గాంధీ సేవలను స్మరించుకున్నారు. 21వ శతాబ్దంలో దేశాన్ని కంప్యూటర్ యుగం వైపు నడిపించి ఒక దశ, దిశ చూపించిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ గారని గుర్తుచేశారు. సాంకేతిక యుగం వైపు దేశ యువతను సన్నద్ధం చేసిన నాయకుడని కొనియాడారు. మహాత్మగాంధీ, ఇందిరా గాంధీ లాంటి మహానాయకుల స్ఫూర్తితో పనిచేస్తూ రాజీవ్ గాంధీ దేశ సమగ్రత కోసం ప్రాణాలర్పించారని అన్నారు. టెలికాం, కంప్యూటర్ లాంటి ఆధునిక సాంకేతిక విప్లవం తేవడమే కాకుండా పరిపాలనలో మహిళలను భాగస్వామ్యం చేసినప్పుడే దేశం పురోభివృద్ధి సాధిస్తుందని భావించి స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్లు కల్పించారని పేర్కొన్నారు. లోక్‌సభ, శాసనసభల్లో మహిళా రిజర్వేషన్లకు సంబంధించి ఎలాంటి చిక్కుముడులు లేకుండా పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించి మరోసారి బిల్లును ప్రవేశపెట్టాలని ప్రధానమంత్రి గారిని కోరారు. తెలంగాణతో ఇందిరాగాంధీ కుటుంబానికి గొప్ప అనుబంధం ఉందని, ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు చేయడంలో సోనియా గాంధీ గారు సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, సలహాదారు వి హనుమంతరావుతో పాటు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నరు.

# ఎబోలా ముంచుకొస్తోంది.. భారత్ లో హైఅలెర్ట్..

**ముద్ర డెస్క్ :**

ఆఫ్రికా దేశాల్లో మళ్లీ ఎబోలా వైరస్ విజృంభణ ప్రపంచ దేశాలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ముఖ్యంగా డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఉగాండా, సౌత్ సూడాన్ దేశాల్లో ఎబోలా కేసులు వేగంగా పెరుగుతుండటంతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ 3 దేశాల నుంచి భారత్‌కు వచ్చే ప్రయాణికులపై ప్రత్యేక నిఘా పెట్టాలని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలోని అన్ని అంతర్జాతీయ విమానాశ్రయాల్లో హెల్త్ డెస్క్‌లను యాక్టివేట్ చేస్తూ ఉన్నతాధికారులకు కీలక మార్గదర్శకాలను జారీ చేసింది.

**ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిక.. వైరస్ లక్షణాలు ఇవే!**

ఎబోలా వైరస్ అత్యంత ప్రమాదకరమైన అంటువ్యాధి అని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇప్పటికే స్పష్టం చేసింది. ఈ వైరస్ సోకిన వ్యక్తుల్లో ప్రాథమికంగా కింది లక్షణాలు కనిపిస్తాయి. తీవ్రమైన జ్వరం, నీరసం.. తలనొప్పి, కండరాల నొప్పులు.. గొంతు నొప్పి, వాంతులు, విరోచనాలు.. పరిస్థితి మరింత విషమిస్తే బాధితుల్లో అంతర్గత, బాహ్య రక్తస్రావం కూడా సంభవించే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా సంక్రమిత రోగి యొక్క శరీర ద్రవాలైన రక్తం, లాలాజలం, చెమట మొదలైనవి ద్వారా ఈ వైరస్ ఆరోగ్యవంతులకు అత్యంత వేగంగా వ్యాపిస్తుంది. అందుకే కోవిడ్ తరహాలోనే దీని విషయంలోనూ జాగ్రత్త అవసరమని వైద్య శాఖ స్పష్టం చేసింది.

**విమానాశ్రయాల్లో కఠిన నిబంధనలు.. 21 రోజుల క్వారంటైన్!**

కేంద్ర ఆరోగ్య శాఖ జారీ చేసిన తాజా మార్గదర్శకాల ప్రకారం.. ఆఫ్రికా దేశాల నుంచి ముఖ్యంగా ప్రభావిత ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులు తప్పనిసరిగా విమానాశ్రయాల్లోని హెల్త్ డెస్క్‌లలో తమ ఆరోగ్య పరిస్థితిని, ప్రయాణ వివరాలను వెల్లడించాల్సి ఉంటుంది. ఇటీవల ఆఫ్రికా దేశాలకు వెళ్లివచ్చిన వారు లేదా అక్కడి ప్రజలతో సన్నిహితంగా ఉన్నవారికి జ్వరం, ఒళ్లు నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించాలి.



సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
శుక్రవారం 22.05.2026
www.mudranews.in | @mudranews



## జీర్ణక్రియను మెరుగుపరచుకోండి

చల్లటి నీరు తాగడం వల్ల జీర్ణరసాల ప్రభావం తగ్గి, రక్తనాళాలు సంకోచిస్తాయి. దీనివల్ల ఆహారం సరిగ్గా అరగక గ్యాస్, ఎసిడిటీ వంటి సమస్యలు తలెత్తుతాయి.




## నకిలీ బీటీ-3 పత్తి విత్తనాల రాకెట్ గుట్టురట్టు

**600 కిలోల విత్తనాలు స్వాధీనం**

**నలుగురు అరెస్ట్**



**ముద్ర, మల్కాజిగిరి:** ఎల్ బీనగర్ ఎస్ వోటీ పోలీసులు, వ్యవసాయ శాఖ అధికారులు, హయత్ నగర్ పోలీసులతో కలిసి నిర్వహించిన సంయుక్త ఆపరేషన్ లో అంతర్రాష్ట్ర నకిలీ బీటీ–3 పత్తి విత్తనాల రాకెట్ను బట్టబయలు చేశారు. ఈ కేసులో నలుగురిని అరెస్ట్ చేసి, సుమారు 600 కిలోల నకిలీ బీటీ–3 పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకున్నారు. పెద్ద అంబర్‌పేటలోని పిస్తాహౌస్ హోటల్ సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న రెండు వాహనాలను తనిఖీ చేయగా, మహీంద్రా బొలెరో వాహనంలో 10 గన్నీ సంచుల్లో నకిలీ పత్తి విత్తనాలు గుర్తించారు. నిందితులు నంద్యాల జిల్లా నుంచి తెలంగాణకు అక్రమంగా విత్తనాలు తరలిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. పోలీసులు టాటా నెక్సాన్, మహీంద్రా బొలెరో వాహనాలతో పాటు నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. రైతులకు అధిక దిగుబడి వస్తుందని నమ్మబలికి నకిలీ విత్తనాలను విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నట్లు నిందితులు ఒప్పుకున్నారని తెలిపారు. ఈ నకిలీ విత్తనాల వాడకం వల్ల పంటలు దెబ్బతినడంతో పాటు రైతులకు భారీ ఆర్థిక నష్టం కలిగే ప్రమాదం ఉందని పోలీసులు హెచ్చరించారు. పరారీలో ఉన్న మరో నిందితుడు రామ్మోహన్ రెడ్డి కోసం గాలింపు కొనసాగుతోందని తెలిపారు.

## తెలంగాణ రైల్వే నెట్వర్క్ ను బలోపేతం చేస్తాం

**కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్**



**ముద్ర, న్యూఢిల్లీ :** తెలంగాణలో రైల్వే నెట్‌వర్క్ అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వం పూర్తి అంకితభావంతో పనిచేస్తోందని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు. హైదరాబాద్ ప్రయాణికులకు ఎంతో కీలకమైన ఎంఎంటీఎస్ సేవలను మరింత మెరుగుపరిచేందుకు వీలుగా, త్వరలోనే ఉన్నతాధికారులతో ప్రత్యేక భేటీ నిర్వహించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి న్యూఢిల్లీలో గురువారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో కొనసాగుతున్న రైల్వే ప్రాజెక్టుల పురోగతి, కొత్తగా చేపట్టాల్సిన ప్రాజెక్టులు, రైల్వే లైన్ల ఎలక్ట్రిఫికేషన్‌పై సుదీర్ఘంగా సమీక్షించారు. రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పన, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా సాగుతున్న సుమారు 42 ప్రధాన రైల్వే అభివృద్ధి పనుల ప్రస్తుత స్థితిగతులపై ఈ సమావేశంలో ప్రత్యేకంగా చర్చించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల సామాన్య, మధ్యతరగతి ప్రయాణికులకు అత్యంత కీలకమైన కొత్త రైల్వేలైన్లు, హైస్పీడ్ రైల్ కారిడార్ పనుల పురోగతి, ఎంఎంటీఎస్ రైలు సర్వీసుల విస్తరణ, వాటి పురోగతిపై ఇరువురు నేతలు చర్చలు జరిపారు.

## జొన్న పంటలను పీఎస్ఎస్ పథకంలో చేర్చండి

**కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కు మంత్రి తుమ్మల వినతి**



**ముద్ర, తెలంగాణ బ్యూరో :** మొక్కజొన్న, జొన్న పంటలను పీఎస్ఎస్ పథకంలో చేర్చాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కు విజ్ఞప్తి చేశారు. 2026–27 ఆర్థిక సంవత్సరానికి పీఎంఆర్‌కేవీవై–పీడీఎంసీ, ఎంఐడీహెచ్ పథకాల కింద ఉద్యానశాఖకు నిధుల కేటాయింపులు పెంచాలని వినతి చేశారు. ఈ రబీ సీజన్‌కు సంబంధించిన పొద్దుతిరుగుడు కొనుగోలు పరిమితిని 3,690 మెట్రిక్ టన్నుల నుంచి 15,262 మెట్రిక్ టన్నులకు పెంచాలని కేంద్రమంత్రిని మంత్రి తుమ్మల కోరారు. గురువారం హైదరాబాద్ లోని రాజేంద్రనగర్‌లో ఉనగన ఐసీఏఆర్ ఐఐఎంఆర్‌లో తుమ్మల కేంద్ర మంత్రితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పామాయిల్‌పై ఉన్న దిగుమతి సుంకాన్ని పెంచేలా సంబంధిత మంత్రిత్వ శాఖతో మాట్లాడాలని మంత్రి తుమ్మల కోరారు. మంత్రి చేసిన వినతులపై కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సానుకూలంగా స్పందించారు. త్వరలోనే సమగ్ర సమీక్ష నిర్వహించి అన్ని సమస్యలను పరిష్కరిస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు.

## మహిళా సాధికారత కోసం వారోత్సవాలు

**25 నుంచి 31 వరకు నిర్వహణ**

**గ్రామీణ మహిళలు, ఎస్హెచ్జీ, యువతులు, బాలికలకు కార్యక్రమాలు**

**ముద్ర, తెలంగాణ బ్యూరో:** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ సర్కార్..మహిళా సాధికారత కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. ఈ నెల 25 నుంచి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా 'మహిళా వారోత్సవాలు' నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ వారోత్సవాలు జరుగనున్నాయి. గ్రామీణ మహిళలు, ఎస్‌హెచ్‌జీ, యువతులు, బాలికలకు ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నారు. మహిళల ఆర్థిక స్వావలంబనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఈ సందర్భంగా జీవనోపాధి యూనిట్లు, రుణమేళాలు, అవగాహన సదస్సులను నిర్వహించనున్నారు. మే 29న హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇంక్యుబేటర్ కార్యక్రమం ప్రారంభంకానుంది. మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే దిశగా ఈ కార్యక్రమం జరగనుంది.ఎస్‌హెచ్‌జీ మహిళలతో 450 ఆర్టీసీ బస్సుల ఫ్లాగ్ ఆఫ్, 0.5 మెగావాట్ సౌర విద్యుత్ ప్లాంట్ల ప్రారంభం, మహిళా సంఘాలకు బ్యాంకు రుణాలు, వడ్డీలేని లోన్లు విడుదల వంటి కార్యక్రమాలు జరుగనున్నాయి. టీనేజ్ బాలికలతో మాక్ పార్లమెంట్ నిర్వహణ, మహిళా సంఘ భవనాలు, గోదాములకు శంకుస్థాపనలు, కోళ్ల పెంపకం, సూక్ష్మ పరిశ్రమల యూనిట్ల గ్రౌండింగ్ వంటి కార్యక్రమాలు కూడా జరగనున్నాయి. దివ్యాంగులకు బ్యాటరీ వాహనాల పంపిణీ, తేనెటీగల పెంపకం, బయో ఇన్‌పుట్ సెంటర్ల ఏర్పాటు, మహిళల భద్రత కోసం ప్రత్యేక వింగ్ కార్యక్రమాలు, టీనేజ్ బాలికలకు సైకిళ్ల పంపిణీ, ఆరోగ్య శిబిరాలు, ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నారు. వారోత్సవాల్లో భాగంగా పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయనున్నారు.

# సింగరేణికి సిరులు..

- సోలార్ ఎనర్జీ నిల్వతో ఆర్థిక ప్రయోజనం
- మిగులు సోలార్ విద్యుత్ కు విలువ తెచ్చిన సింగరేణి
- రాష్ట్రంలోనే తొలి అతిపెద్ద ప్రాజెక్టు సింగరేణిలో ఏర్పాటు
- నాలుగు నెలల్లోనే సత్ఫలితాలు
- బీఈఎస్ఎస్‌తో రూ.26 లక్షల ఆదా





**ముద్ర, తెలంగాణ బ్యూరో :** ప్రజా ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రంలోనే తొలిసారిగా సింగరేణి సంస్థలో ఏర్పాటు చేసిన బ్యాటరీ విద్యుత్ నిల్వ వ్యవస్థ (బీఈఎస్ఎస్) మంచి ఫలితాలు ఇస్తోంది. పగటిపూట ఉత్పత్తి అయ్యే అదనపు సౌర విద్యుత్తును ఉచితంగా గ్రిడ్‌కు పంపకుండా బ్యాటరీల్లో నిల్వ చేసి అవసరమైనప్పుడు వినియోగించడం ద్వారా సంస్థకు ఆర్థిక లాభం చేకూరుతోంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు నాలుగు నెలల క్రితం మందమర్రి ప్రాంతంలోని 28 మెగావాట్ల సౌర విద్యుత్ కేంద్రానికి అనుబంధంగా ఒక మెగావాట్ సామర్థ్యం గల బ్యాటరీ విద్యుత్ నిల్వ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఇందుకోసం సింగరేణి సంస్థ రూ.2.5 కోట్లు వెచ్చించింది.సింగరేణి ఇప్పటికే ఎనిమిది ప్రాంతాల్లో 245.5 మెగావాట్ల సామర్థ్యం గల సౌర విద్యుత్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఇందులో కొంత విద్యుత్తు స్థానిక అవసరాలకు వినియోగించగా, మిగిలిన విద్యుత్తును ఇప్పటివరకు ఎటువంటి లాభం లేకుండా గ్రిడ్‌కు సరఫరా చేసేది. ఈ పరిస్థితిని మార్చేందుకు మందమర్రిలో ప్రయోగాత్మకంగా బీఈఎస్ఎస్‌ను ఏర్పాటు చేశారు.జనవరి నుంచి ఇప్పటివరకు ఈ వ్యవస్థ ద్వారా 3,35,485 యూనిట్ల మిగులు విద్యుత్తును నిల్వ చేసి అవసరమైనప్పుడు వినియోగించుకోవడంతో సింగరేణికి రూ.25.66 లక్షల ఆర్థిక లాభం కలిగింది. ఒక మెగావాట్ సామర్థ్యం గల వ్యవస్థ ద్వారానే ఇంత పెద్ద మొత్తంలో ఆదా కావడం విశేషమని యాజమాన్యం తెలిపింది.పునరుత్పాదక ఇంధన వనరులను ప్రోత్సహించే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా భవిష్యత్తులో మరిన్ని ప్రాజెక్టులు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు సింగరేణి యాజమాన్యం వెల్లడించింది.

# మీ పాలనకు రోజులు దగ్గరపడ్డాయి

- సంబురంగా సాగిన సాగును కష్టాల కడలిలో ముంచెత్తారు
- మీ దద్దమ్మ పాలనపై రైతుల్లో తిరుగుబాటు మొదలైంది
- ఈ నెల 23న కేబినెట్ సమావేశంలో రైతు సమస్యలపై చర్చించాలి
- చనిపోయిన రైతుల కుటుంబాలకు రూ. 25లక్షల పరిహారం ప్రకటించాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కేటీఆర్ బహిరంగ లేఖ



**ముద్ర, తెలంగాణ బ్యూరో :** రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనకు రోజులు దగ్గరపడ్డాయని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీ రామారావు అన్నారు. రాష్ట్రంలో పంటల కొనుగోళ్లలో నెలకొన్న సంక్షోభం, రైతుల ఇబ్బందులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన బహిరంగ లేఖ రాశారు. రెండు నెలలుగా కొనుగోలు కేంద్రాల్లో రైతులు అష్టకష్టాలు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో పండుగలా సాగిన వ్యవసాయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షోభంలోకి నెట్టిందని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారని పేర్కొన్నారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులు రోజుల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని, గన్నీ బ్యాగుల కోసం కూడా రైతులే డబ్బులు చెల్లించే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. పంట కొనుగోళ్లు ఆలస్యం కావడంతో రైతులు తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద మరణించిన రైతు కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ నెల 23న జరిగే మంత్రివర్గ సమావేశంలోనైనా ప్రభుత్వం రైతుల సమస్యలపై దృష్టి పెట్టాలని కేటీఆర్ సూచించారు. వేలాది కొనుగోలు కేంద్రాల్లో పేరుకుపోయిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులకు చెల్లింపులు చేయాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ పాలనలో పంట కొనుగోళ్లు పకడ్బందీగా జరిగేవని, కరోనా సమయంలో కూడా చివరి గింజ వరకు కొనుగోలు చేశామని గుర్తు చేశారు. ప్రస్తుతం రైతులు పంటను కాపాడుకునేందుకు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు.


# ధరణి తిప్పలు తప్పిస్తాం

- అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం..
- ఎన్నికల నాటి 'బొమ్మల ఇళ్ల' నాటకాలకు చెక్..
- నాడు దొరల గడీల్లో బందీ అయిన భూ రికార్డులు
- నేడు పేదల చేతుల్లోకి పట్టాలు
- రాష్ట్రాన్ని రూ.8.18 లక్షల కోట్ల అప్పుల్లో ముంచినా..
- సంక్షేమానికి వెనకడుగు వేయం
- రూపాయి లంచం లేకుండా నేరుగా ఖాతాల్లోకే నగదు
- సత్తుపల్లి ప్రజా దర్బార్‌లో మంత్రి పొంగులేటి



**ముద్ర, ఖమ్మం :** గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్ లోపాలతో పేదలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో పాల్గొన్న మంత్రి ప్రజల నుంచి వినతులు స్వీకరించి మాట్లాడారు. గత పాలకులు రాష్ట్రాన్ని రూ.8.18 లక్షల కోట్ల అప్పుల్లో ముంచినా సంక్షేమ కార్యక్రమాల్లో వెనకడుగు వేయబోమన్నారు. తమ ప్రభుత్వం తొలి ఏడాదిలోనే రూ.22,500 కోట్లతో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిందని తెలిపారు. ఇప్పటికే 1.25 లక్షల ఇళ్లు పూర్తయ్యాయని, జూన్ నాటికి మరో లక్ష ఇళ్లు సిద్ధమవుతాయని చెప్పారు. లబ్ధిదారుల ఖాతాల్లో ప్రతి సోమవారం నేరుగా నిధులు జమ చేస్తున్నామని వెల్లడించారు. సత్తుపల్లి పరిధిలోని భూ సమస్యలపై స్పందించిన మంత్రి, పేదపల్లి, నారాయణపురం ప్రాంతాల్లోని వేల ఎకరాల భూములకు సర్వే నిర్వహించి అర్హులైన రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. పహాణీల్లో పేర్లు నమోదు చేయాలని సూచించారు. రుద్రాక్షపల్లి, కొకపాడు, తాళపెంట తదితర గ్రామాల్లో అటవీ–రెవెన్యూ భూ వివాదాలను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. అటవీ హక్కుల చట్టం కింద పట్టాలు పొందిన రైతులకు సాగులో ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మట్ట రాఘమయి దయానంద్ పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుడు ఆత్మహత్యయత్నం



**ముద్ర, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి:** కొన్ని నెలలుగా పారిశుధ్య కార్మికులకు జీతాలు చెల్లించకపోవడంతో మనస్తాపానికి చెందిన ఓ మల్టిపర్పస్ వర్కర్ పురుగుల మందు సేవించి ఆత్మహత్య యత్నానికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కేటిదొడ్డి మండలం కొండాపురం మల్టి ఫర్పస్ వర్కర్ గా పని చేస్తున్న రాజు అనే కార్మికుడికి కొన్ని నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో ఇటీవల జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు చేశారన్నా నెపంతో రాజును విధుల నుంచి తొలగింవారు. దీంతో మనస్తాపం చెందిన రాజు ఆదివారం రాత్రి పురుగుల మందు సేవించి ఆత్మహత్య యత్నానికి పాల్పడినట్లు తెలిసింది. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స కోసం గద్వాల ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం కర్నూల్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం రాజు ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపారు. రాజును తొలగించడానికి 12న జరిగిన గ్రామ సమావేశంలో తీర్మాణం చేసినట్లు పంచాయతీ కార్యదర్శి శంషాద్ వెల్లడించారు. వార్డు మెంబర్లకు తెలియకుండా కార్మికుడు రాజును విధుల నుంచి తొలగించాలనే అంశం ఎజెండాలో తీర్మాణించ లేదని వార్డు మెంబర్లు ఆరోపించారు. ఎజెండాలో తమకు తెలియకుండా కొన్ని అంశాలు పొందుపరిచిన కార్యదర్శి పై విచారణ చేపట్టి, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ డిపీఓకు వినతి పత్రం అందజేసినట్లు వార్డు మెంబర్లు తెలిపారు. గ్రామ సర్పంచ్, గ్రామ పంచాయతీ సెక్రటరీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఐపీఎల్ మ్యాచ్ తో ట్రాఫిక్ ఆంక్షలు



**ముద్ర, మల్కాజిగిరి:** ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో మే 22న జరగనున్న ఐపీఎల్ మ్యాచ్ నేపథ్యంలో ట్రాఫిక్ రద్దీ నివారించేందుకు మల్కాజ్‌గిరి ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక ఆంక్షలు విధించారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు నాగోల్–ఉప్పల్–హబ్సిగూడ, బోడుప్పల్–ఉప్పల్–అంబ ర్‌పేట్ మార్గాల్లో భారీ ట్రాఫిక్ ఉండే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలు వీలైనంత వరకు ప్రత్యామ్నాయ మార్గాలు వినియోగించాలని సూచించారు. భారీ వాహనాలకు ఉప్పల్ జంక్షన్ పరిధిలో మళ్లింపులు అమలు చేస్తామని వెల్లడించారు. ఘట్‌కేసర్ నుంచి వచ్చే భారీ వాహ నాలను నాగోల్ వైపు, ఎల్‌బీనగర్ నుంచి వచ్చే వాహనాలను బోడుప్పల్–చెంగిచెర్ల మార్గాల వైపు మళ్లించనున్నారు. అలాగే వరంగల్–హైదరాబాద్ మార్గంలో ప్రయాణించే వాహనాలు ఔటర్ రింగ్ రోడ్ వినియోగించాలని సూచించారు. ఉప్పల్ జంక్షన్ వద్ద ఎలివేటెడ్ కారిడార్ పనులు కొనసాగుతున్నందున ఇప్పటికే ట్రాఫిక్ డైవర్షన్లు అమల్లో ఉన్నాయని తెలిపారు. మ్యాచ్‌కు వచ్చే ప్రేక్షకులు వ్యక్తిగత వాహనాల కంటే మెట్రో రైలు, ఆర్టీసీ బస్సులు వినియోగించాలని సూచించారు. స్టేడియం వెలుపల ప్రత్యేక పార్కింగ్ ప్రాంతాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రజలు ట్రాఫిక్ ఆంక్షలను గమనించి తమ ప్రయాణాలను ముందుగానే ప్రణాళిక చేసుకుని పోలీసులకు సహకరించాలని డీసీపీ ట్రాఫిక్–2 కోరారు.

## మలబద్ధకం బారిన పడకండి



చల్లటి నీరు మనం తినే ఆహారంలోని కొవ్వులను గడ్డకట్టేలా చేస్తుంది. దీనివల్ల పేగుల గోడలు గట్టిపడి దీర్ఘకాలిక మలబద్ధకం ఏర్పడే ప్రమాదం ఉంది.

# పొలిటికల్ తుఫాన్

- పొలిటిక్స్‌ను షేక్ చేస్తున్న 'కాక్రోచ్ జనతా పార్టీ'..
- కేవలం 48 గంటల్లోనే 66 లక్షల ఇన్‌స్టా ఫాలోవర్లు!
-బొద్దింకల పార్టీతో దేశ రాజకీయాల్లో కలకలం..!
- సుప్రీంకోర్టు వ్యాఖ్యలతో పుట్టిన కొత్త రాజకీయ ఉద్యమం
- సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తున్న కాక్రోచ్ జనతా పార్టీ
- యువత కోసం కొత్త వేదికా..? లేక సెటైరికల్ రాజకీయ తుఫానా..?

ముద్ర, డెస్క్ : దేశ రాజకీయాల్లో ఇప్పుడు సోషల్ మీడియా సెటైరికల్ ఉద్యమాల హవా నడుస్తోంది. తాజాగా 'కాక్రోచ్ జనతా పార్టీ' (CJP) పేరుతో వెలుగులోకి వచ్చిన ఓ వినూత్న రాజకీయ వ్యంగ్య ఉద్యమం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. కేవలం 48 గంటల్లోనే ఈ పార్టీ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాకు 66 లక్షలకుపైగా ఫాలోవర్లు రావడం సోషల్ మీడియాలో సంచలనం సృష్టించింది. యువత, నిరుద్యోగం, రాజకీయ వ్యవస్థ, మీడియా స్వేచ్ఛ వంటి అంశాలపై వ్యంగ్య పోస్టులు చేస్తూ ఈ పార్టీ నెటిజన్లను ఆకట్టుకుంటోంది.

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చేసిన "బొద్దింకలు వంటి యువత" వ్యాఖ్యల నేపథ్యంలో ఈ ఉద్యమం పుట్టుకొచ్చినట్లు తెలుస్తోంది. ఆ వ్యాఖ్యలు వైరల్ కావడంతో మాజీ ఆమ్ ఆద్మీ పార్టీ సోషల్ మీడియా వ్యూహకర్త అభిజీత్ దీప్కే 'కాక్రోచ్ జనతా పార్టీ'ని ప్రారంభించాడు. యువత




కోసం, యువత చేత, యువతకోసం రాజకీయ వేదిక అంటూ ప్రచారం చేస్తున్న ఈ పార్టీ సోషల్ మీడియాలో ఫోటోలు, వీడియోలు, సెటైరికల్ మీమ్స్‌తో హల్‌చల్ చేస్తోంది.

ఈ పార్టీ ఇప్పటికే ఐదు సూత్రాల మేనిఫెస్టోను ప్రకటించింది. మహిళలకు 50 శాతం రిజర్వేషన్, మీడియా స్వేచ్ఛకు రక్షణ, ఫిరాయింపు రాజకీయాలపై కఠిన చర్యలు వంటి డిమాండ్లను ముందుకు తెచ్చింది. ఆసక్తికరంగా టీఎంసీ ఎంపీలు మహువా మొయిత్రా, కీర్తి ఆజాద్ కూడా సరదాగా ఈ పార్టీపై స్పందించడం మరింత వైరల్ అయింది.

అభిజీత్ దీప్కే మాట్లాడుతూ ఇది సంప్రదాయ రాజకీయ పార్టీ కాదని, వ్యవస్థ పట్టించుకోని ప్రజల గొంతుకగా ప్రారంభించిన సామాజిక-రాజకీయ ఉద్యమమని తెలిపారు. అయితే ఈ ఉద్యమం కొద్ది రోజుల ట్రెండ్‌గా మిగిలిపోవచ్చని కూడా ఆయన వ్యాఖ్యానించారు. అయినప్పటికీ సోషల్ మీడియా ప్రభావం రాజకీయాల్లో ఎంతగా పెరిగిందో 'కాక్రోచ్ జనతా పార్టీ' ఉదాహరణగా నిలుస్తోంది.

## ధాన్యం కొనుగోలు పై రైతులు ఆందోళన చెందకండి

**మంత్రి శ్రీధర్ బాబు**

**మహాదేవపూర్, ముద్ర:** ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావొద్దని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు రైతులను కోరారు.. గురువారం ధాన్యం కొనుగోలు పై మంత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుంచి ప్రతి గింజను కొనుగోలు చేయడానికి కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. రైతులు ఎలాంటి అపోహలు, ఆందోళనలు పెట్టుకోవద్దని, ప్రభుత్వం పూర్తిస్థాయిలో వారి పక్షాన నిలుస్తుందని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, సకాలంలో జరుగుతుందని మంత్రి తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు ప్రభుత్వం చేస్తున్నదని ఆయన వివరించారు. రైతుల సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని, రైతుల ప్రయోజనాల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

## పుష్కర స్నానమాచరించిన రాష్ట్ర గవర్నర్




**మహాదేవపూర్, ముద్ర:** కాళేశ్వరంలో ప్రతిష్టాత్మకంగా గురువారం నుండి ప్రారంభమైన సరస్వతి పుష్కారాలలో రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్ల దంపతులు పాల్గొని పుష్కర స్నానమాచరించారు.కాళేశ్వరం చేరుకున్న గవర్నర్ దంపతులకు రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, కమిషనర్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్ లు ఘన స్వాగతం పలికారు. గవర్నర్ దంపతులు సరస్వతి ఘాట్ చేరుకుని బ్రాహ్మణుల వేదమంత్ర ఘోషతో శాస్త్రోక్తంగా పుణ్య స్నాన మాచరించారు. గవర్నర్ దంపతులు పుష్కర స్నానం అనంతరం కాళేశ్వర ముక్తేశ్వరులను దర్శించుకుని అభిషేకం ప్రదోషకాల పూజలు నిర్వహించారు.గవర్నర్ దంపతులకు ఆలయ మర్యాదలతో పూర్ణ కుంభ స్వాగతం పలికారు.గవర్నర్ దంపతులకు వేద పండితులు ఆశీర్వచనం పలికి తీర్థ ప్రసాదాలను అందజేశారు.మంత్రులు స్వామివారి శేష వస్త్రాలను గవర్నర్ దంపతులకు అందజేశారు.కాళేశ్వర చిత్రపటాన్ని జ్ఞాపికగా అందజేశారు. కంచి కామకోటి పీఠధిపతులు విజయేంద్ర సరస్వతి వారిని గవర్నర్ దంపతులు దర్శించుకుని ఆశీర్వాదం పొందారు. అంత్య పుష్కరాలలో ప్రధమరోజు అత్యంత ఆకర్షణీయంగా నిర్వహించిన నవరత్న గోదావరి హారతి కార్యక్రమంలో గవర్నర్ దంపతులు పాల్గొని తన్మయత్యంలో మునిగి పోయారు.

## ప్రొఫెసర్ నాగేశ్వర్.. ఓ టీవీ ఛానెల్‌పై కేసు నమోదు

**ముద్ర, అమరావతి :** రాజకీయ నేతలపై అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలతో ప్రొఫెసర్ నాగేశ్వర్‌తో పాటు ఓ టీవీ ఛానెల్‌పై కేసు నమోదైంది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలపై అవమానకర వ్యాఖ్యలు చేశారంటూ జనసేన నేతలు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కాకినాడ జిల్లా ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్‌లో జనసేన పార్టీ నాయకులు ఫిర్యాదు చేశారు. టీవీ చర్చా కార్యక్రమంలో చేసిన వ్యాఖ్యలు పార్టీ కార్యకర్తల మనోభావాలను దెబ్బతీశాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సమాచారం. ఈ ఘటనపై రాజకీయ వర్గాల్లో చర్చ కొనసాగుతోంది.

# ఒకే వేదికపై మెగా బ్రదర్స్

**మెగా 15 ప్రారంభోత్సవంలో చిరు, నాగబాబు, పవన్ కలయిక**
**వైరల్ అవుతున్న ఫొటోలు,**
**మెగాభిమానుల్లో ఆనందాలు**
**ట్రెడిషనల్ లుక్ లో అన్నదమ్ములు, జోష్ మెగా ఫ్యాన్స్**

**ముద్ర డెస్క్ :** తన కొత్త సినిమా ప్రారంభోత్సవం వేళ.. 30 ఏళ్ల నాటి జ్ఞాపకాన్ని గుర్తుచేసుకున్నారు అగ్ర నటుడు చిరంజీవి (Chiranjeevi). ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. చిరంజీవి హీరోగా బాబీ మరో సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ మూవీ గురువారం ఉదయం పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. ఈ వేడుకకు చిరంజీవి సోదరుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ (Pawan Kalyan) ముఖ్య అతిథిగా హాజరై, ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ కొట్టారు. దీనిపై ఆనందం వ్యక్తం చేస్తూ చిరంజీవి పోస్టు పెట్టారు.

''ఈరోజు కళ్యాణ్ బాబుకి, నాకు మధ్యలో క్లాప్ బోర్డు కనిపిస్తుంటే.. 30 సంవత్సరాల క్రితం ఇదే సీన్ రివర్స్‌లో జరిగిన సందర్భం గుర్తుకొస్తోంది. డిప్యూటీ సీఎం హోదాలో టైమ్ తీసుకుని, నా 158వ (Mega 158) సినిమా ప్రారంభోత్సవంలో పాల్గొని, క్లాప్ కొట్టి అందరినీ ఆనందపరిచినందుకు థాంక్యూ. లవ్




యు కళ్యాణ్'' అని పేర్కొన్నారు. పవన్ తొలి సినిమా 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' (1996) ప్రారంభోత్సవాన్ని చిరంజీవి గుర్తుచేసుకున్నారు. అంటే.. అప్పుడు చిరంజీవి క్లాప్ కొట్టారన్నమాట. చిరంజీవి– బాబీ కాంబినేషన్‌లో ఇప్పటికే హిట్ మూవీ 'వాల్తేరు వీరయ్య' వచ్చిన సంగతి తెలిసిందే.

## కాళేశ్వరంలో మ్యూజియంను ప్రారంభించిన కంచి పీఠాధిపతి, గవర్నర్



**మహాదేవపూర్, ముద్ర:** రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా దంపతులు గురువారం 1.20 కోట్ల వ్యయంతో నిర్మించబడిన నూతన మ్యూజియంనుకంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతితో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ మ్యూజియంను పరిశీలించి, అందులో ఏర్పాటు చేసిన విభిన్న శిలా సంపదను ఆసక్తిగా వీక్షించారు. ఈ మ్యూజియం చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా నిర్మించబడినదని గవర్నర్ తెలిపారు. ప్రజలు, ముఖ్యంగా యువత మరియు విద్యార్థులు ఈ మ్యూజియంను సందర్శించి శిలా సంపదపై అవగాహన పెంపొందించుకోవాలని ఆయన కోరారు. ప్రాచీన శిలా సంపదతో మ్యూజియం ఏర్పాటు చేయడం పట్ల ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దేవాదాయ శాఖ కార్యదర్శి శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం గవర్నర్ దంపతులకు జిల్లా యంత్రాంగం ధన్యవాదాలు తెలిపారు.

# స్త్రీ శక్తి థీమ్‌తో మహానాడు-2026

**20 తీర్మానాలను చేపట్టాలని టీడీపీ పొలిట్ బ్యూరోలో నిర్ణయం**
**పండుగలా మహానాడు నిర్వహించాలన్న టీడీపీ అధినేత**



**ముద్ర, అమరావతి** : మహానాడు–2026ను స్త్రీ శక్తి థీమ్‌తో నిర్వహించాలని టీడీపీ పొలిట్ బ్యూరో నిర్ణయించింది. 20 తీర్మానాలు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. గురువారం పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు నేతృత్వంలో టీడీపీ పొలిట్ బ్యూరో సమావేశం వర్చువల్‌గా జరిగింది. ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా వర్చువల్‌గా జరిగిన ఈ పొలిట్ బ్యూరో భేటీలో సీఎం క్యాంప్ కార్యాలయం నుంచి సీఎం చంద్రబాబు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ పాల్గొనగా... వేర్వేరు ప్రదేశాల నుంచి మిగిలిన పొలిట్ బ్యూరో సభ్యులు సమావేశానికి హాజరయ్యారు. సుమారు రెండున్నర గంటల పాటు జరిగిన సమావేశంలో మహానాడు నిర్వహణపై సుదీర్ఘంగా చర్చించారు. ఏయే తీర్మానాలు ప్రవేశపెట్టాలి... తీర్మానాల్లో సారాంశం ఏ విధంగా ఉండాలి.. వంటి అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక సూచనలు చేశారు. ఈ నెల 27, 28వ తేదీల్లో జరగనున్న మహానాడులో మొత్తంగా 20 తీర్మానాలను ప్రవేశపెట్టాలని పొలిట్ బ్యూరోలో నిర్ణయించారు. వీటిల్లో 10 ఏపీ, 4 తెలంగాణ, 1 అండమాన్ కు సంబంధించి తీర్మానాలు ఉన్నాయి. వీటితో పాటు మరో 4 ఉమ్మడి తీర్మానాలతో పాటు... అంతిమంగా కీలక రాజకీయ తీర్మానం చేపట్టాలని పొలిట్ బ్యూరో నిర్ణయిచింది. ఇక 2026 మహానాడును స్త్రీ శక్తి థీమ్ తో నిర్వహించాలని నిర్ణయించడంతో... దాన్ని ప్రతిఫలించేలా మహానాడు ఉండాలని.. అలాగే ప్రసంగాలు ఉండాలని సీఎం ఆదేశించారు. పార్టీ ఆవిర్భావం నుంచి మహిళలకు, మహిళా సాధికారతకు, వారికి హక్కులు కల్పించే విషయంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నారనే అంశాన్ని వివరించాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రతీ పథకంలోనూ మహిళలను భాగస్వాములను చేసేలా చర్యలు తీసుకుంటున్నామనే విషయాన్ని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. వీటితో పాటు ప్రభుత్వం అమలు చేసే పథకాలు, చేపడుతోన్న కార్యక్రమాలు, చేస్తున్న అభివృద్ధి, వస్తున్న పెట్టుబడులు వంటి వాటిపై కూలంకుషంగా చర్చించాలని సీఎం ఆదేశించారు. ఈ మహానాడులో జరిగిన చర్చతో రాష్ట్రంలో అమలవుతున్న పథకాలపై మరోసారి చర్చ జరగాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఇక మన దేశం–మన బాధ్యత పేరుతో పొదుపు చర్యలకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ప్రత్యేకంగా చర్చ జరపాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇక రాష్ట్రంలో గొడ్డలి పార్టీ అరాచకాలను, కుట్రలను బహిర్గతం చేయడంతో పాటు ప్రజల్లో అవగాహన పెంచేలా ఉండాలని పొలిట్ బ్యూరో అభిప్రాయపడింది. ఇక తెలుగుదేశం చరిత్ర, ఎన్టీఆర్ సిద్ధాంతాలపై నేటి తరానికి తెలిసేలా మహానాడులో ప్రజెంటేషన్స్ ఇవ్వనున్నారు. హైబ్రీడ్ పద్దతుల్లో ఈసారి మహానాడు జరుగుతున్నా... మహానాడు స్పూర్తి మాత్రం కొనసాగాలని సీఎం సూచించారు. మహానాడు కార్యక్రమాన్ని పండుగలా చేపట్టాలని పొలిట్ బ్యూరో సమావేశంలో సీఎం చంద్రబాబు సూచించారు. రెండు రోజుల ముందు నుంచి ప్రతి ఇంటిపై టీడీపీ జెండా ఎగరేయాలన్నారు. పార్టీ అగ్రనాయకత్వం మొదలుకుని క్షేత్ర స్థాయి కార్యకర్త వరకు మహానాడులో భాగస్వాములను చేసేలా నిర్వహించాలని టీడీపీ అధినేత ఆదేశించారు. ఇక అన్ని క్లస్టర్లల్లో ఎన్టీఆర్ విగ్రహం పెట్టి మహానాడును ప్రారంభించాలని పొలిట్ బ్యూరో సమావేశంలో నిర్ణయించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం నుంచి పొలిట్ బ్యూరో సమావేశానికి వర్చువల్గా రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు , మంత్రివర్యులు, కింజరపు అచ్చం నాయుడు , వర్ల రామయ్య పాల్గొన్నారు.

## మరణించిన జర్నలిస్టు కుటుంబాలకు ఆర్థిక సహాయం

**తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి**




**ముద్ర, హైదరాబాద్ :** తెలంగాణ మీడియా అకాడమి ఆధ్వర్యంలో ఇటీవల అకాల మరణం పొందిన పలువురు జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేసినట్లు ప్రెస్ అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. గురువారం నాంపల్లిలోని కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో జర్నలిస్టుల సంక్షేమ నిధి కమిటీ 5వ సమావేశం చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఆర్థిక సహాయం కోసం వచ్చిన 29 దరఖాస్తులను కమిటీ సభ్యులు పరిశీలించి 17 మంది మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు, తీవ్ర ప్రమాదాలకు గురైన, దీర్ఘకాలికంగా అనారోగ్యం బారిన పడిన నలుగురు జర్నలిస్టులకు కూడా కమిటీ ఆర్థిక సహాయం మంజూరు చేసింది.

ఈ కమిటీ సమావేశంలో ఎంపికైన 17 మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు ఒక లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సాయం, అలాగే ఆయా కుటుంబాలకు ప్రతి నెల మూడు వేల రూపాయల చొప్పున పెన్షన్ ఐదు సంవత్సరాల పాటు అందజేస్తామని ఆయన తెలిపారు. మరణించిన జర్నలిస్టుల కుటుంబాలలో ఎల్.కే.జి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న ఇద్దరు పిల్లలకు ఒక్కొక్కరికి నెలకు ఒక వెయ్యి రూపాయల చొప్పున ట్యూషన్ ఫీజును మంజూరు చేస్తున్నట్లు ఆయన వివరించారు.ఈ కమిటీ సమావేశంలో సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ డి.ఎస్. జగన్, మీడియా అకాడమి కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వర రావు, అకౌంట్స్ ఆఫీసర్ పూర్ణ చందర్ రావు, మేనేజర్ డి.ఆర్.ఎస్. శైలేశ్వర్ రెడ్డి, పాల్గొన్నారు.

## అబద్ధాల రాజకీయాలకు బి.ఆర్.ఎస్ పెట్టింది పేరు

- రైతులు మరణించారన్నది ముమ్మాటికీ అవాస్తవం
- 8,575 కొనుగోలు కేంద్రాల నుండి 46.21 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు ఇది రైతు పక్షపాత ప్రభుత్వం
-కేటీఆర్ పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపాటు



**ముద్ర, హైదరాబాద్ :** రైతుల సంక్షేమంపై బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అసత్యమని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మరణించారన్న కేటీఆర్ వ్యాఖ్యల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం బురద చల్లే ప్రయత్నమే తప్ప వాస్తవం కాదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడి, కొనుగోళ్లు నమోదయ్యాయని మంత్రి తెలిపారు. 2025–26 రబీ సీజన్‌లో 8,575 కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 46.21 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. రైతులకు ఇప్పటికే రూ.7,841 కోట్ల చెల్లింపులు జరిగాయని, 6.3 లక్షల మంది రైతులు లబ్ధి పొందారని చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో ధాన్యం కొనుగోళ్లలో అవినీతి, మిల్లర్లతో కుమ్మక్కు, చెల్లింపుల ఆలస్యం జరిగాయని ఉత్తమ్ ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టును ఏటీఎంలా వాడుకుని వేల కోట్లు దోచుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం పారదర్శక పాలనతో రైతుల భవిష్యత్తు కోసం పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు.

## బండి భగీరథ్ రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌కు హైకోర్టు అనుమతి

**ముద్ర, హైదరాబాద్** : బండి భగీరథ్ ముందస్తు బెయిల్ పిటిషన్ ఉపసంహరణకు హైకోర్టు అనుమతించింది. మైనర్ బాలిక తల్లి ఫిర్యాదు మేరకు ఈనెల 8న పేట్‌బషీరాబాద్ పీఎస్‌లో భగీరథ్‌పై పోక్సో కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ కేసులో ఆయన ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఈనెల 15న వాదనలు విన్న హైకోర్టు.. తీర్పును రిజర్వు చేసింది. 16న భగీరథ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ నేపథ్యంలో ముందస్తు బెయిల్ పిటిషన్ ఉపసంహరణకు ఆయన తరఫున న్యాయవాది అనుమతి కోరారు. న్యాయవాది విజ్ఞప్తి మేరకు హైకోర్టు ఆ పిటిషన్‌ను కొట్టివేసింది. రెగ్యులర్ బెయిల్ పిటిషన్ దాఖలు చేసుకునేందుకు అనుమతించింది.

సమగ్ర సమాచార పత్రిక
# ముద్ర
శుక్రవారం 22-05-2026
www.mudranews.in | @mudranews



### బరువు పెరగకుండా జాగ్రత్తపడండి

చల్లటి నీళ్లు తాగడం వల్ల శరీరంలో కొవ్వు కరిగే ప్రక్రియ మందగిస్తుంది. ఇది క్రమంగా బరువు పెరగడానికి కారణమవుతుంది.



## రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలి

**- ఆరెకపూడి గాంధీ**



**ముద్ర, హైదరాబాద్:** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో ఉషా ముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామారం వరకు వయా ఎల్లమ్మ బండ ప్రధాన రహదారి పై చేపడుతున్న 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులను పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ జలమండలి మరియు సీఎంసి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లమ్మబండ రోడ్డులో తీవ్ర ట్రాఫిక్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, సమస్య పరిష్కారానికే రోడ్డు విస్తరణ చేపట్టినట్లు తెలిపారు. పనుల్లో ఉన్న అడ్డంకులను తొలగించి, రోడ్డు విస్తరణను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. రోడ్డు విస్తరణలో భాగంగా విద్యుత్ స్థంబాల స్థానభ్రంశం, డివైడర్ సుందరీకరణ, మధ్యలో ఉన్న బండరాళ్ల తొలగింపు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పనుల సమయంలో దెబ్బతిన్న మంచినీటి పైప్‌లైన్‌ను వెంటనే పునరుద్ధరించాలని సూచించారు. నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా మన్నికైన రహదారిని నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని గాంధీ తెలిపారు. ఈ రోడ్డు విస్తరణతో ట్రాఫిక్ తగ్గడంతో పాటు ప్రజలకు సమయం, ఇంధనం ఆదా అవుతాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు డీజీఎం శ్రీనివాస రాజు, సీఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు డీఈ మౌనిక, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, జిల్లా గణేష్, మారేళ్ల శ్రీనివాస్, ఎండీ ఇబ్రహీం, కాజా, కాలనీ వాసులు పాల్గొన్నారు

## 26న టీఆర్ఎస్ పార్టీ జెండా పండుగ

**- జిల్లా అధ్యక్షుడు గవినోళ్ల శ్రీనివాస్**



**ముద్ర, నారాయణపేట:** నారాయణపేట జిల్లా కేంద్రంలో ఈనెల 26న ఉదయం 10 గంటలకు టీఆర్ఎస్ పార్టీ జెండా పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు గవినోళ్ల శ్రీనివాస్ తెలిపారు. గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన పార్టీ నాయకులతో కలిసి మాట్లాడారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేస్తామని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో 28 గ్రామాల్లో గ్రామ కమిటీలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నెల రోజులపాటు జరిగే జెండా పండుగ కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి విద్యార్థికి ఉచిత విద్య, ప్రతి పేద కుటుంబానికి ఉచిత వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. రైతు సంక్షేమం, సామాజిక న్యాయం కోసం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తామని, యువతకు నాలుగు లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. స్వయం ఉపాధి కోసం బ్యాంకులతో సంబంధం లేకుండా ప్రభుత్వమే రూ.20 కోట్ల వరకు రుణ సహాయం అందించే విధానాన్ని తీసుకువస్తామని తెలిపారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ఆసుపత్రి సేవలు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాను రెండు ఎకరాలకు మాత్రమే పరిమితం చేసి రైతులకు అన్యాయం చేసిందని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలపై నిరసన కార్యక్రమాలు చేపట్టి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడతామని తెలిపారు.

ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు చంద్రు, నీలి జనార్దన్, శివ శంకర్, వెంకటప్ప, నారాయణ రెడ్డి, భీంశప్ప తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం

**- కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్**



**ముద్ర ప్రతినిధి నాగర్‌కర్నూల్:** నాగర్‌కర్నూల్ జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా అధికారులు, రాజకీయ పార్టీలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ సూచించారు. గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. భారత ఎన్నికల సంఘం రాజ్యాంగంలోని ఆర్టికల్ 324, ప్రజాప్రతినిధుల చట్టం–1950 ప్రకారం 2026 అక్టోబర్ 1ను అర్హత తేదీగా నిర్ణయించి ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. తెలంగాణలో 24 ఏళ్ల తర్వాత ఈ ప్రక్రియ నిర్వహిస్తున్నామని, గతంలో 2002లో చేపట్టినట్లు గుర్తుచేశారు.

అక్టోబర్ 1, 2026 నాటికి 18 ఏళ్లు పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యమన్నారు. మరణించిన వారు, ఇతర ప్రాంతాలకు మారిన వారు, డూప్లికేట్ ఓట్ల తొలగింపును కూడా ఈ ప్రక్రియలో భాగంగా చేపడుతున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఉన్న ఓటర్ల జాబితాను 2002 ఎస్ఐఆర్ జాబితాతో మ్యాపింగ్ చేస్తున్నామని, పాత జాబితాలో పేరు లేకుంటే తల్లిదండ్రులు లేదా తాతముత్తాతల వివరాలను ఎన్యూమరేషన్ ఫారంలో నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు. ప్రారంభ దశలో ఎలాంటి పత్రాలు సమర్పించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటి సర్వే నిర్వహించి కొత్త ఓటర్ల నుంచి నమోదు ఫారాలు స్వీకరిస్తారని తెలిపారు. ప్రతి ఓటరును బీఎల్‌వో కనీసం మూడు సార్లు సందర్శించి వివరాలు నమోదు చేస్తారని చెప్పారు. ఓటర్లు ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్ ద్వారా కూడా ఆన్‌లైన్‌లో ఫారాలు సమర్పించుకోవచ్చన్నారు.

జూలై 31న డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదల చేసి, ఆగస్టు 30లోగా అభ్యంతరాలు స్వీకరిస్తామని తెలిపారు. అనంతరం సెప్టెంబర్ 28 నాటికి అభ్యంతరాల పరిష్కారం పూర్తి చేసి అక్టోబర్ 1, 2026న తుది ఓటరు జాబితా విడుదల చేస్తామని వెల్లడించారు. ఇంటింటి సర్వే సమయంలో ప్రజలు పూర్తి వివరాలతో ఫారాలు సమర్పించి తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

# పోక్సో బాధితులకు అండగా భరోసా కేంద్రం

**- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా. జిల్లెల్ల చిన్నారెడ్డి**



**ముద్ర, వనపర్తి:** పోక్సో బాధితులకు అన్ని సేవలు ఒకే చోటే అందించడమే భరోసా కేంద్రం లక్ష్యమని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో డీఎస్పీ కార్యాలయ సమీపంలో ఏర్పాటు చేసిన "భరోసా సెంటర్" మరియు ఏఆర్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో నూతన జిమ్ సెంటర్‌ను ఆయన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, డీఐజీ ఎల్ఎస్ చౌహాన్ లతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ చిన్నారెడ్డి మాట్లాడుతూ పోక్సో, రేప్ కేసుల బాధితులకు మానసిక క్షోభ తగ్గిస్తూ, గోప్యతను కాపాడుతూ భరోసా కేంద్రాలు అండగా నిలుస్తున్నాయని తెలిపారు. బాధితులకు వైద్యం, చట్టపరమైన సహాయం, మానసిక కౌన్సెలింగ్, పునరావాసం వంటి అన్ని సేవలను ఒకేచోట అందించడమే భరోసా కేంద్రాల ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం 2018లో ప్రారంభించిన భరోసా కేంద్రాలు మహిళల భద్రతకు కీలకంగా మారాయని, ఈ విధానం ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలిచిందని డీఐజీ ఎల్ఎస్ చౌహాన్ తెలిపారు.

ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించేందుకు క్రీడా కార్యక్రమాలు దోహదపడతాయని, ఆరోగ్యానికి శారీరక దారుఢ్యం అవసరమని చెప్పారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ సునీత రెడ్డి తదితరులు జిమ్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అనంతరం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక క్రీడా వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేశారు. పోలీస్ జట్టు విజేతగా, ఉపాధ్యాయుల జట్టు రన్నరప్‌గా నిలిచాయి. అనంతరం పోలీసు సిబ్బందికి నూతన క్యాప్స్‌ను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో డీఎస్పీలు బాలాజీ నాయక్, గిరి ప్రసాద్, మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### కొండారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన డాక్టర్ చిన్నారెడ్డి

పెద్దమందడి మండలం బలిజపల్లె గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు కొండారెడ్డి భార్య శకుంతల మరణవార్త తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ధైర్యంగా ఉండాలని మనోధైర్యం చెప్పారు.

ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, వనపర్తి మండల్ సింగల్ విండో మాజీ అధ్యక్షుడు సహదేవుడు, వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి బాబా, వనపర్తి మండల ఎన్ఎస్ యూఐ అధ్యక్షుడు ఎత్తం చరణ్ రాజ్, సీనియర్ నాయకులు ఎంట్ల రవి, తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజ్‌గిరి అభివృద్ధి, సమస్యలపై సమీక్ష సమావేశం



**ముద్ర మల్కాజ్‌గిరి**

ఉప్పల్ నాగోల్‌లోని స్వాగత్ గ్రాండ్ హోటల్‌లో నూతనంగా ఏర్పడిన మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజా సమస్యలు, అభివృద్ధి పనులు, 2027 జనగణన, జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ సమస్యలపై సమీక్ష సమావేశం ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి అధ్యక్షతన గురువారం నిర్వహించారు.

ఈ సమావేశానికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరై నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మచ్చ బొల్లారం డివిజన్‌లో హిందూ స్మశానవాటిక వద్ద ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్‌ను వెంటనే తొలగించాలని, రాంకీ సంస్థ నిర్వహిస్తున్న ప్లాస్టిక్ వ్యాపారంపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన జేసీబీలు, బాబ్‌క్యాట్ వాహనాలు లేకపోవడంతో పాటు కార్మికుల కొరత తీవ్రంగా ఉందని పేర్కొంటూ సిబ్బంది సంఖ్య పెంచాలని సూచించారు. సఫిల్‌గూడ, బండ చెరువు, కొత్త చెరువు, మోతుకులకుంట చెరువుల్లో గుర్రం తొలగింపు పనులు వేగవంతం చేయాలని కోరారు.

ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ మ్యాపింగ్ చేపట్టాలని, ఏఓసీ అదనపు రోడ్ల నిర్మాణానికి సంబంధించిన రూ.910 కోట్ల ప్రాజెక్టును ఆలస్యం చేయకుండా అమలు చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న 28 కిలోమీటర్ల సీఆర్ఎంపీ రోడ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో వైకుంఠ ధామం లేకపోవడం బాధాకరమని పేర్కొంటూ స్మశానవాటికల్లో కనీస వసతులు కల్పించాలని ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్యే ప్రస్తావించిన అన్ని అంశాలపై కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి సానుకూలంగా స్పందిస్తూ తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సుమతి, ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్సీ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు సబిత ఇంద్రారెడ్డి, శ్రీదేవి రెడ్డి, సుధీర్ రెడ్డి, చామకూర మల్లారెడ్డి, బం డారు లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి



కూకట్ పల్లి



తాండూరు

**ముద్ర, కూకట్ పల్లి/తాండూరు:** దివంగత మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కూకట్‌పల్లి, తాండూర్ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళి కార్యక్రమాలు నిర్వహించారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కేపీహెచ్‌బీ కాలనీ మలేషియా టౌన్‌షిప్ సర్కిల్, బాలనగర్ చౌరస్తాల్లోని రాజీవ్ గాంధీ విగ్రహాలకు టీపీసీసీ ఉపాధ్యక్షుడు, తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ దేశంలో ఐటీ రంగం, సాంకేతిక సంస్కరణలకు రాజీవ్ గాంధీ పునాది వేశారని కొనియాడారు. ఆయన దూరదృష్టి వల్లే దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, రాబోయే రోజుల్లో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు.

వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలోని రాజీవ్ కాలనీలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బతుల నాగు ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బతుల నాగు మాట్లాడుతూ దేశానికి కంప్యూటర్ యుగాన్ని పరిచయం చేసిన దార్శనికుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. 18 ఏళ్ల యువతకు ఓటు హక్కు కల్పించి, పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసిన ఆధునిక భారత నిర్మాతగా ఆయన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అనంతరం నాయకులు తాండూర్ మాతా శిశు ఆసుపత్రిలో రోగులు, బాలింతలకు పండ్లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధారా సింగ్ నాయక్ , మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు శ్రీ బతుల నాగు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కావాలి సంతోష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాలరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మీడియా అక్రెడిటేషన్ కార్డులు అందజేసిన జిల్లా కలెక్టర్

**ముద్ర ప్రతినిధి, నాగర్‌కర్నూల్:**

జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ గురువారం నాగర్‌కర్నూల్‌లో మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యులకు 2026–2028 సంవత్సరాలకు సంబంధించిన అక్రెడిటేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజా సంబంధాల అధికారి (డీపీఆర్ఓ) కిరణ్ కుమార్‌తో పాటు మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు, ఎలక్ట్రానిక్ మీడియా మరియు ప్రింట్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.



### మహిళలు సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలి

**ముద్ర ప్రతినిధి నాగర్‌కర్నూల్:**

తెలంగాణ ప్రభుత్వం మహిళా సంఘాల సభ్యులకు అందిస్తున్న సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని నాగర్‌కర్నూల్ మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర కుమార్ సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ఇండస్ట్రియల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులకు ఉద్యమ్ రిజిస్ట్రేషన్‌పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి, వ్యాపార రంగాల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎంఎస్ఎంఈ ద్వారా ఉద్యమ్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం వలన వ్యాపారాలకు అధికారిక గుర్తింపు లభించడంతో పాటు ప్రభుత్వ సబ్సిడీలు, రుణాలు, ప్రోత్సాహక పథకాల ప్రయోజనాలు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతి మహిళా సంఘ సభ్యురాలు ఉద్యమ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను తెలుసుకుని వినియోగించుకోవాలని సూచించారు. మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సక్రమంగా ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెప్మా డీఎంసీ శ్వేత, టీఎంసీ శంకర్, ఆర్పీలు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### పెన్షనర్ల వివరాలను యాప్ లో నమోదు చేయాలి

**ముద్ర ప్రతినిధి, నాగర్‌కర్నూల్:**


తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల పరిధిలో ప్రస్తుతం బ్యాంకు ఖాతాల ద్వారా పెన్షన్ పొందుతున్న వారి వివరాలను ఎఫ్ఆర్ఎస్ యాప్‌లో అప్లోడ్ చేయాలని ప్రభుత్వం ఆదేశించినట్లు మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి తెలిపారు. ఈ ప్రక్రియలో భాగంగా నాగర్‌కర్నూల్ మున్సిపల్ పరిధిలో బ్యాంకు ఖాతాల ద్వారా పెన్షన్ పొందుతున్న 2652 మంది పెన్షనర్ల వివరాలను మే 30లోగా వార్డు ఆఫీసర్ల ద్వారా యాప్‌లో నమోదు చేయనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం పెన్షన్ పొందుతున్న వారి ఫోటోలను వార్డు ఆఫీసర్లు ఎఫ్ఆర్ఎస్ యాప్‌లో నమోదు చేస్తారని తెలిపారు. కొందరు పెన్షనర్లు మరణించిన తర్వాత కూడా వారి బ్యాంకు ఖాతాల్లో పెన్షన్ జమ అవుతున్న ఘటనలను గుర్తించేందుకు ఈ ప్రత్యేక ప్రక్రియ చేపడుతున్నట్లు వివరించారు. ప్రతి పెన్షనర్‌ను ప్రత్యక్షంగా గుర్తించి ఫోటో నమోదు చేయడం జరుగుతుందని, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారు లేదా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారికి కొంత కాలం మినహాయింపు ఉంటుందని తెలిపారు. కాబట్టి పెన్షనర్లు అందరూ వార్డు ఆఫీసర్లకు పూర్తి సహకారం అందించాలని మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

సమగ్ర సమాచార పత్రిక
# ముద్ర
22.05.2026 శుక్రవారం, హైదరాబాద్
www.mudranews.in | @mudranews



**గొంతు సమస్యల నుంచి రక్షణ**

ఫ్రిజ్ నీటిని నేరుగా తాగడం వల్ల గొంతులో కఫం గట్టిపడుతుంది. ఇది శ్వాస మార్గాలను మూసివేసి గొంతు నొప్పి, దగ్గు, సైనస్ వంటి ఇన్ఫెక్షన్లకు దారితీస్తుంది.





## ధాన్యం కొనుగోళ్లపై ఆందోళన వద్దు

- మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి

**ముద్ర ప్రతినిధి, నిర్మల్ :**

నిర్మల్ జిల్లాలోని ప్రతి కొనుగోలు కేంద్రంలో అమ్మకానికి వచ్చిన ధాన్యాన్ని ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేస్తుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి స్పష్టం చేశారు. సారంగాపూర్ మండలంలోని కౌట్ల, సారంగాపూర్, జామ్ గ్రామాలతో పాటు నిర్మల్ మార్కెట్ యార్డ్లో ఏర్పాటు చేసిన మొక్కజొన్న, వరి కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో నిల్వ ఉన్న పంట ఉత్పత్తులను పరిశీలించి, అక్కడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్ముకోవడంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కొనుగోలు కేంద్రాల్లో తూకాలు సక్రమంగా జరిగేలా చూడాలని, సేకరించిన ధాన్యానికి సంబంధించిన చెల్లింపులు త్వరగా జరిగేలా అధికారులు చొరవ చూపాలని కోరారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూస్తామన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేసేలా చూస్తామన్నారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, రైతు సేవా సహకార సంఘం చైర్మన్ ధర్మాజీ రాజేందర్, మాజీ జడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, నాయకులు ముడుసు సత్యనారాయణ, కౌన్సిలర్లు రాజు, నరేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరం

- లబ్దిదారులకు చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**ముద్ర ప్రతినిధి, జగిత్యాల :**

సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరమని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణ, మండలానికి చెందిన ముగ్గురు లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.80వేల విలువగల చెక్కులను లబ్ధిదారులకు జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ క్యాదసు నవీన్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## 'సీసీఐ'ని పునరుద్ధరించాలి

**బోథ్, ముద్ర:**

ఆదిలాబాద్లో సీసీఐని తిరిగి ప్రారంభించాలని తెలంగాణ అధ్యయన సమాలోచన కేంద్రం (టాస్క్) డిమాండ్ చేసింది. గురువారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో వారు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా టాస్క్ రాష్ట్ర అధ్యక్షుడు డా. ఎర్రోజు శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణలోని అత్యంత వెనుకబడిన, గిరిజన ప్రాంతమైన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పారిశ్రామిక రంగానికి గుండెకాయ లాంటి 'సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా' (సిసిఐ) యూనిట్‌ను తుక్కు (స్క్రాప్) కింద అమ్మేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగిస్తోందని అన్నారు. సుమారు 50 కోట్ల స్వల్ప విలువగల యంత్ర సామగ్రి వేలానికి కేంద్ర భారీ పరిశ్రమల శాఖ టెండర్లు పిలవడం అంటే ఈ ప్రాంత ఆర్థిక, సామాజిక భవిష్యత్తును శాశ్వతంగా సమాధి చేయడమేనని అన్నారు. ఎన్నికలొచ్చినప్పుడల్లా 'సిసిఐ పునరుద్ధరణ'ను ప్రధాన అస్త్రంగా వాడుకుని ఓట్లు దండుకున్న రాజకీయ శక్తులు, నేడు చేతులెత్తేయడం క్షమించరాని నేరమని, అపారమైన సహజవనరుల లభ్యతను, పారిశ్రామిక సంపద అభివృద్ధికి గల అవకాశాలను గాలికి వదిలేసి, వేలాది కుటుంబాల ఉపాధి ఆశలను కేవలం ఇనుప ముక్కల ధరతో(తుక్కు) తూచడం పాలకుల సంకుచిత ఆర్థిక విధానాలకు నిదర్శనమని ఎద్దేవా చేశారు. విశాఖ ఉక్కుకు నిధుల ఊపిరిపోసి నిలబెట్టిన కేంద్ర పెద్దలకు, ఆదిలాబాద్ సిసిఐ ప్లాంట్ విషయంలో మాత్రం కేవలం 50 కోట్ల స్క్రాప్ విలువ ఎందుకు కనిపిస్తోందో సమాధానం చెప్పాలన్నారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను ఆదుకున్నట్లే.. అదే తరహా చిత్తశుద్ధితో ఆదిలాబాద్ సిసిఐ ప్లాంట్‌కు కూడా ప్యాకేజీ ప్రకటించాలనీ డిమాండ్ చేశారు. కేవలం 2,000 కోట్ల పెట్టుబడి పెడితే మళ్లీ బతికే అపార ఖనిజ సంపద కలిగిన ప్లాంట్‌ను తెగనమ్మడం తెలంగాణ పట్ల కేంద్రానికి ఉన్న వివక్షకు పరాకాష్ట అని అన్నారు. వెనుకబడిన ప్రాంతాన్ని ఆదుకునేందుకు 2,000 కోట్ల పెట్టుబడి పెట్టడం పెద్ద భారం ఏమీ కాదని, లాభనష్టాల బేరీజుతోనే ప్రభుత్వాలు నడవాలనుకుంటే, ప్రజల సంక్షేమానికి అర్థమే లేకుండా పోతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో కేంద్రంపై ఒత్తిడి పెంచాలంటే కేవలం లేఖలకే పరిమితం కాకూడదనీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబులు చిత్తశుద్ధితో పూర్తి స్థాయిలో పోరాడి ఈ తుక్కు టెండర్లను తక్షణమే నిలిపివేయించాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో టాస్క్ కో కన్వీనర్ రవీందర్, ప్రకాష్, గోడం గణేష్, రంగన్న, శ్రీనివాస్, విలాస్, వెంకట్ నారాయణ, విజగిరి నారాయణ, సిర్ర దేవేందర్,ఎడ్ల ఆశన్న, నరాల రమణయ్య, తుడుందెబ్బ నాయకులు వెట్టి మనోజ్, అర్క శేషారావు, సలాం అరుణ్, ఆత్రం గణపతి, తొడసం ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.




# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- రైతులకు ఇబ్బంది కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి
- కలెక్టర్ బి. సత్యప్రసాద్

**ముద్ర, కోరుట్ల ;**



జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్ల సేకరణ ప్రక్రియ పర్యవేక్షణలో భాగంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ గురువారం జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలంలోని కలికోట, అంబారి పేట, తాండ్రియాల, గంబీర్ పూర్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చిన వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ధాన్యం తూకం, నిల్వ మరియు రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చుడాలని అన్నారు. అదేవిధంగా మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. అలాగే రైతులు విక్రయించిన ధాన్యం సకాలంలో మిల్లులకు చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, డీ సి ఓ మనోజ్ కుమార్, తహసీల్దార్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి

- కాంగ్రెస్ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు

**ముద్ర, కోరుట్ల :**



కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్లో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 40 ఏళ్ళ వయసులో భారత యువ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన రాజీవ్‌గాంధీ బహుశా ప్రపంచంలోనే అతి పిన్నవయస్కులైన ప్రభుత్వాధినేతల్లో ఒకరని అన్నారు. రాజీవ్‌గాంధీ దేశ చరిత్రలోనే అతిపెద్ద మెజార్టీ సాధించారు. రాజీవ్‌గాంధీ పూర్తిగా రాజకీయ కుటుంబానికి చెందినవారు అయినప్పటికీ ఆలస్యంగా, అయిష్టంగా రాజకీయాల్లో ప్రవేశించి కూడా ఇంత పెద్ద మెజార్టీ సాధించడం గర్వకారణమని స్వాతంత్ర ఉద్యమంలోను ఆ తరువాత 4 తరాల పాటు భారతదేశానికి సేవలు అందించిన రాజకీయ కుటుంబానికి చెందిన రాజీవ్‌గాంధీ అనివార్య పరిస్థితుల్లోనే రాజకీయ ప్రవేశం చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, కౌన్సిలర్ లక్ష్మణ్, నాయకులు, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### రాజీవ్ గాంధీకి ఘనంగా నివాళులు

**ముద్ర ప్రతినిధి, నిర్మల్ :**

భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. నియోజకవర్గ ఇంచార్జి శ్రీహరి రావు క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే స్థానిక రాజీవ్ ఐటీఐ లో జరిగిన కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్ రాజీవ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన సేవలను కొనియాడారు.



## కేంద్రీయ విద్యాలయం కోసం స్థల పరిశీలన

- పాల్గొన్న ఎమ్మెల్యే, కలెక్టర్, వాలంతరి డైరెక్టర్ జనరల్

**ముద్ర ప్రతినిధి, జగిత్యాల :**



గత కొద్ది రోజులుగా ఎమ్మెల్యే సంజయ్ వర్సెస్ ఎంపీ అరవింద్ ల మధ్య కేంద్రీయ విద్యాలయంకు భూమి కేటాయించే విషయంలో కొనసాగుతున్న వివాదం గురించి తెలిసిందే. ఇందులో భాగంగా జగిత్యాల రూరల్ మండలంలోని చలిగల్‌లో ఏర్పాటు చేయనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, కేంద్రీయ విద్యాలయం కొరకు గురువారం స్థల పరిశీలన చేశారు. ఇందులో భాగంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, డైరెక్టర్ జనరల్ వాలంతరి అనితతో కలిసి పరిశీలించారు. అలాగే వాలంతరి భూమి హద్దులు, సర్వే నెంబర్లు పరిశీలించారు. ఈ మేరకు చల్గల్ లో ఏర్పాటు చేయబోయే పాఠశాల నిర్మాణానికి సంబంధించిన ప్రణాళికలు, విద్యార్థులకు కల్పించాల్సిన మౌలిక వసతులు, భవన నిర్మాణం, రహదారి సౌకర్యాలు తదితర అంశాలపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే విధంగా అన్ని వసతులతో ఆధునిక పాఠశాల నిర్మాణం చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, కేంద్రీయ విద్యాలయం నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ మేరకు స్థల పరిశీలన చేయడం జరిగిందని, చేపట్టనున్న పాఠశాల నిర్మాణానికి అవసరమైన అన్ని సదుపాయాలను సమగ్రంగా, ప్రణాళికాబద్ధంగా అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జగిత్యాల రూరల్ తహసీల్దార్ హకిమ్, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు ఇన్చార్జిల నియామకం

**ముద్ర ప్రతినిధి, నిర్మల్ :**

భారత రాష్ట్ర సమితి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు ఆయా జిల్లాలకు ఇంచార్జీలను నియమిస్తూ పార్టీ ఉత్తర్వులు జారీ చేసింది. అన్ని నియోజకవర్గాల ఇంచార్జీలతో పాటు ప్రతీ నియోజకవర్గానికి ఒక్కరు చొప్పున ఐటీ నిపుణులతో కలిపి తెలంగాణ భవన్ లో డిజిటల్ శిక్షణ ఇవ్వబడుతుంది. ఇప్పటికే ప్రకటించిన మేరకు సభ్యత్వ నమోదుకు సంబంధించిన డిజిటల్ యాప్ త్వరలో సిద్ధం కానుంది. తెలంగాణ భవన్ లో శిక్షణ అనంతరం వీరు బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయాల్లో ఇప్పటికే నియమించబడిన పార్టీ ప్రధాన కార్యదర్శులు, నియోజకవర్గాల ఇంచార్జీల ఆధ్వర్యంలో అన్ని నియోజకవర్గాల వారీగా ఆయా జిల్లా పార్టీ కార్యలయాలలో శిక్షణ శిబిరాలు నిర్వహిస్తారు. ఆయా నియోజకవర్గంలో ఉన్న బూత్ ల సంఖ్యను బట్టి బూత్ కు ఇద్దరు చొప్పున నిర్ణయించిన తేదీ నుంచి వారం రోజుల పాటు శిక్షణా శిబిరాలు నిర్వహిస్తారు. ఈ ప్రక్రియలో రాష్ట్ర కమిటీ నుంచి నియమించబడిన ప్రధాన కార్యదర్శులు, నియోజకవర్గాల ఇంచార్జుల ఆధ్వర్యంలో ఈ మొత్తం వ్యవహారాలను, ఆయా జిల్లాల వారీగా నిర్వహించబడుతుంది. సభ్యత్వ నమోదు శిక్షణ పూర్తయిన వెంటనే సభ్యత్వ నమోదు తేదీని ప్రకటిస్తారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నియోజకవర్గాల వారీగా ఇంచార్జీల వివరాలు ఇలా ఉన్నాయి. సిర్పూర్ నియోజకవర్గానికి పి జగన్మోహన్ రావు, చెన్నూరు కు తిప్పని లింగన్న, బెల్లంపల్లికి మిరియాల రాజిరెడ్డి, మంచిర్యాల కు కౌశిక హరి, ఆసిఫాబాద్ కు తొంగల సత్యనారాయణ, ఖానాపూర్ కు సుమిత్ర ఆనంద్ తనోబా, ఆదిలాబాద్ కు రాథోడ్ జనార్ధన్, బోథ్ కు శ్రీకాంత్ రెడ్డి, నిర్మల్ కు మూల రాజిరెడ్డి, ముధోల్ కు రఘువీర్ సింగ్ ఇంచార్జీలుగా నియుక్తులయ్యారు.



## వైభవంగా సరస్వతి అంత్య పుష్కరాలు ప్రారంభం

- పుష్కర స్నానమాచరించిన కంచి పీఠాధిపతి

**మహాదేవపూర్, ముద్ర:**

సరస్వతి అంత్య పుష్కరాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. పుష్కరాల తొలి రోజు ఉదయం 5.43 గంటలకు పవిత్ర సంగంలో తొలి పుణ్యస్నానాన్ని కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వాములు, ఐటి పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దంపతులు, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ధార్మిక సలహాదారు శ్గోవింద హరి తదితరులు ఆచరించారు.అలాగే భూపాలపల్లి, రంగారెడ్డి నియోజకవర్గాల శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, మల్ రెడ్డి రంగారెడ్డి పుష్కర స్నానంలో పాల్గొన్నారు. పుష్కరాల సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చి పవిత్ర స్నానాలు ఆచరిస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేపట్టింది. చలువ పందిళ్లు, భద్రత, పారిశుధ్యం, తాగునీరు, వైద్య సేవలు, రవాణా వంటి అన్ని సదుపాయాలు ఏర్పాటు చేశారు.ఈ పుష్కరాలలో భక్తులు సౌకర్యవంతంగా, సురక్షితంగా పుష్కర స్నానాలు నిర్వహించుకునేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.

## కంచి పీఠాధిపతికి స్వాగతం పలికిన మంత్రి

**మహాదేవపూర్,ముద్ర:**

కాళేశ్వరం సరస్వతి అంత్య పుష్కరాలు ప్రారంభానికి కంచి రామకోటి పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి బుధవారం రాత్రి కాళేశ్వరం చేరుకున్నారు. స్వామి వారిని రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, కొండా సురేఖ మరియు ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, దేవదాయ శాఖ సలహాదారు గోవింద హరి, దేవదాయ శాఖ కమిషనర్ ఎం హనుమంతరావులు స్వాగతం పలికారు. గురువారం తెల్లవారుజామున ఉదయం 5:31 గంటలకు స్వామి వారు సరస్వతి నది అంత్య పుష్కరాలను పుణ్య స్నానం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో సరస్వతి అంత్య పుష్కరాలు ప్రారంభమయ్యాయి.భక్తుల రాకతో కాళేశ్వరం ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకున్నది.



సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
శుక్రవారం 22.05.2026
www.mudranews.in | @mudranews



'బ్రెయిన్ ఫ్రీజ్', పంటి నొప్పిని నివారించండి



చల్లటి నీరు తాగడం వల్ల మెదడులోని నరాలు చల్లబడి తీవ్రమైన తలనొప్పి (బ్రెయిన్ ఫ్రీజ్) రావచ్చు. అలాగే దంతాలు జివ్వుమనడం, పంటి నొప్పి వంటి సున్నితత్వ సమస్యలు కూడా పెరుగుతాయి.

# ధాన్యం సేకరణలో అక్రమాలు అరికట్టాలి

**మిల్లర్ల వద్ద ధాన్యం కోతలు లేకుండా డబ్బులు చెల్లించాలి.**
**బి ఆర్ ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య**



**ముద్ర, తుంగతుర్తి:** ధాన్యం కొనుగోలు సెంటర్లలో అక్రమాలను అరికట్టాలని ధాన్యం దిగుమతి చేసుకుంటున్నా రైస్ మిల్లుల వద్ద వరి ధాన్యంలో కోదలను లేకుండా చేయాలని డిమాండ్ చేస్తూ రావులపల్లి,వెంపటి గ్రామాల లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు రైతులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ధాన్యం సేకరణలో జరుగుతున్న అక్రమాలు అరికట్టాలి అని వరి ధాన్యం దిగుమతి చేసుకుంటున్నా మిల్లుల వద్ద ధాన్యంలో తరుగు కోతలు లేకుండా డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల పేర్ల నమోదు సీరియల్ ప్రకారం కాంటాలు పెట్టాలి అని అన్నారు వచ్చే నాలుగు ఐదు రోజులలో రోహిణి కార్తె వస్తుందని వానాకాలం సీజన్ ప్రారంభం అవుతున్నందున వెంటనే ధాన్యం సేకరణ పూర్తి చేయాలని డిమాండ్ చేసారు. రైతులు ఖరీఫ్ వరి పంట కోసం దుక్కులు దున్నే సమయం ఆసన్నమైనందున ప్రభుత్వం తక్షణమే యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోలు చేపట్టాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలోతునికి సాయిలు, సర్పంచ్ మనోజ్ ,ఎల్లయ్య,మాజీ సర్పంచ్ యాకు నాయక్, నాగయ్య,నాయకులు ప్రసాద్, సురేష్ ,భాస్కర్. వెంకన్న , బిక్షం,వీరస్వామి,నర్సయ్య,రాము..యాదయ్య. అంబేద్కర్. పరశురాములు, సత్తయ్య,నవీన్ లింగయ్య, కాలేంచెర్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో తరుగు పేరిట దోపిడీ



**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** ధాన్యం కొనుగోళ్లలో తరుగు పేరిట రైతులను దోపిడీ చేస్తున్నారని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి ఆరోపించారు. గురువారం భువనగిరి పట్టణం హుస్నాబాద్ లో పిఏసిఎస్ వరి ధాన్యం కొనుగోలు సెంటరును ఆయన పరిశీలించి మాట్లాడుతూ గత పదేళ్ల కేసీఆర్ పాలనలో రైతులు ఎప్పుడైనా ఇలాంటి ఇబ్బందులు పడ్డారా? ఒక రెండు రోజులు ఆలస్యమైనా సరే, ఆయనే స్వయంగా దగ్గరుండి పరిస్థితులను పరిశీలించి, రైతులకు ఎటువంటి కష్టం రాకుండా చూసుకునేవారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యేకు అసలు అవగాహనే లేక నెల రోజుల నుంచి ఇక్కడ ధాన్యం కుప్పలు పేరుకుపోయి ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెలాఖరు వరకు ధాన్యం కుప్పలన్నింటినీ పూర్తిగా ఎత్తేయాలని లేనిపక్షంలో కలెక్టర్ కార్యాలయం ముట్టడించి రోడ్డు దిగ్బంధం చేసి పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్ రెడ్డి, డైరెక్టర్ సురేందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మాదారం రాంకుమార్, దండాబోయిన బాలరాజు యాదవ్, వల్లపు విజయ్, పల్లెపాటి రవికుమార్, దోసపాటి హరీష్, మోతె మనోహర్, మనోజ్, గణేష్, పాదరాజు చిన్న పాల్గొన్నారు.

# క్రీడలతో శారీరక దృఢత్వం మానసికోల్లాసం

**జిల్లా యువజన, క్రీడల అధికారి కే. ధనంజనేయులు**



**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** ఆటలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసానిస్తాయని జిల్లా యువజన, క్రీడల అధికారి కే. ధనంజనేయులు అన్నారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యా చరణ ప్రణాళిక యువజన, క్రీడల వారోత్సవాలలో 4వ రోజు గురువారం ఆడండి, పాల్గొనండి – క్రీడా దినోత్సవం క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి యువత భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి బ్యాడ్మింటన్, వాలీబాల్, షాట్ పుట్, అథ్లెటిక్స్, వంటి క్రీడాలు భువనగిరి లోని ఇండోర్ స్టేడియం, ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో షాట్ పుట్, అథ్లెటిక్స్ 400 మీటర్స్, 800 మీటర్స్ రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐలయ్య, శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది మురళి, శ్రీనివాస్, కుమార్ పాల్గొన్నారు.

# బక్రీద్ ను శాంతియుతంగా జరుపుకోవాలి



**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని పట్టణ సిఐ రమేష్ అన్నారు. బక్రీద్ పండుగ నేపథ్యంలో భువనగిరి పట్టణ పోలీస్ స్టేషన్లో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగ నిర్వహణకు సంబంధించి డిజిపి సి.వి.ఆనంద్, జిల్లా ఎస్పీ అక్షాంష్ యాదవ్ లు సలహాలు సూచనల మేరకు శాంతియుతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. ఈ సమావేశంలో భువనగిరి పట్టణంలోని హిందూ, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# కనులపండువగా తిరుప్పావడ సేవ



కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి గురువారం తిరుప్పావడ సేవ నిర్వహించారు. సకల ప్రాణికోటికి ఆహార కొరత లేకుండా ఉండడం కోసం స్వామివారికి జరిపే అన్నకూటోత్సవాన్నే తిరుప్పావడ అంటారని అర్చక స్వాములు తెలిపారు. ప్రతి గురువారం నైవేద్య సమయంలో తిరుప్పావడ జరుగుతుందని అప్పుడు సుమారు 450 కిలోల అన్నప్రసాదాన్ని, లడ్డు, వడ, తదితర పిండివంటలను శ్రీవారికి నైవేద్యం చేస్తారు. వేదమంత్రోచ్చారణలతో అర్చించి కర్పూరమంగళ హారతులు సమర్పించారు. – ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి

# డబుల్ బెడ్రూమ్ ఇండ్ల పెండింగ్ పనులను పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులు ఆదేశించారు.గురువారం బీబీనగర్ మండల కేంద్రంలో కొండమడుగు, బీబీనగర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అనురాగ్ జయంతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఇండ్ల నిర్మాణాల పురోగతి, మౌలిక వసతుల కల్పన, పెండింగ్ పనులను సంబధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొండమడుగు గ్రామంలో మొత్తం ఎన్ని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించారో, ప్రస్తుతం ఎన్ని ఇండ్లు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉన్నాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇంకా ఎలాంటి పనులు పెండింగ్‌లో ఉన్నాయో వివరాలు కోరారు. ముఖ్యంగా కరెంటు కనెక్షన్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్‌లైన్, నీటి సరఫరా వంటి మౌలిక వసతుల పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.పెండింగ్‌లో ఉన్న విద్యుత్ మరియు డ్రైనేజీ పనులను వెంటనే ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఇండ్ల నిర్మాణాలను పూర్తిచేసి అర్హులైన లబ్ధిదారుల ఎంపిక నిష్పాక్షికంగా చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ అలివేలు, నిజంగా ఈ శ్రీరాములు, పంచాయతీరాజ్ అధికారి దాసయ్య మండల తాసిల్దారులు పాల్గొన్నారు.

# తుంగతుర్తిలో డాగ్ స్క్వాడ్ విస్తృత తనిఖీలు



**ముద్ర, తుంగతుర్తి:** గంజాయి లాంటి మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల నిర్మూలన లక్ష్యంగా పోలీస్ శాఖ పనిచేస్తుందని తుంగతుర్తి ఎస్సై క్రాంతి కుమార్ అన్నారు, గురువారం మండల కేంద్రంలో గంజాయి, మాదకద్రవ్యాలను గుర్తించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తో విస్తృత తనిఖీలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నార్కోటిక్ డాగ్, పోలీసు సిబ్బంది. ఎస్పీ నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు ఈ తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారుసమాజంలో గాంజా ఇలాంటి మాదక ద్రవ్యాన్ని నిర్మూలించడం లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ అనుక్షణం కృషి చేస్తుంది అని అన్నారు, ముఖ్యంగా టీ స్టాల్స్, పాన్ షాప్స్, రోడ్డు వెంట ఉన్న హోటల్స్, బస్టాండ్, కూరగాయల దుకాణాలు నందు నార్కోటిక్ డాగ్ తో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.

**వరంగల్ జంట హత్యల కేసులో..**

# నిందితునికి మరణ శిక్ష

**ముద్ర, వరంగల్:** ప్రేమించి పెళ్లి చేసుకున్న తన భార్యను, మాయమాటలతో తనకు కాకుండా చేస్తున్నారన్న పగతో, భార్య తల్లి దండ్రులను నరికి చంపిన నేరస్తునికి మరణ శిక్ష విధిస్తూ వరంగల్ జిల్లా మొదటి అదనపు జిల్లా జడ్జి జె.మైత్రేయి బుధవారం సంచలన తీర్పు వెలువరించారు. ఈ కేసు పూర్వపరాల్లోకి వెళితే మృతుడు బానోత్ శ్రీను తల్లి బానోతు వీరమ్మ ఫిర్యాదు ప్రకారం వరంగల్ జిల్లా చెన్నారావు పేట మండలం 16 చింతల తండాకు చెందిన తన మనవరాలు దీపిక హనుమకొండలోని పింగళి కళాశాలలో చదువుకునేది. ఈ క్రమంలో తమ సమీప గ్రామమైన గుండెంగ గ్రామానికి చెందిన మేకల నాగరాజు అలియాస్ బన్నీ ప్రేమ పేరుతో ఆమెకు దగ్గరయ్యాడు. ఆటో నడుపుకునే నిందితుని మాటలు నమ్మిన దీపిక ఆ తర్వాత ఎవరికి తెలియకుండా ప్రేమ వివాహం చేసుకున్నట్లు తెలిసింది.

**దీపికపై , కుటుంబ సభ్యులపై పగ పెంచుకొని..**

కొద్ది రోజుల్లోనే నాగరాజు ప్రవర్తన నచ్చక దీపిక తన తల్లిదండ్రుల వద్దకు చేరుకుని అక్కడే స్థిరపడిపోయింది. అప్పటి నుండి దీపికపై, ఆమె కుటుంబ సభ్యులపై పగ పెంచుకొని తనకు తన భార్యను దూరం చేసిన దీపిక తల్లిదండ్రులను, దీపికను, ఇతర కుటుంబ సభ్యులను ఎప్పటికైనా చంపేస్తానని అప్పుడప్పుడు తమ తండాకు వచ్చి నిందితుడు నాగరాజు బెదిరించేవాడని ఆమె ఫిర్యాదులో పేర్కొంది. జూలై 10, 2024 రోజు అర్ధరాత్రి పొడవాటి కత్తితో మోటార్ సైకిల్ పై తమ తండాకు చేరుకున్న నాగరాజు ఇంటి ముందు పడుకున్న దీపికను, ఆమె తండ్రి శ్రీను, తల్లి సుగుణ, సోదరుడు మదన్ లపై విచక్షణా రహితంగా కత్తితో దాడి చేశాడు. ఈ దాడిలో దీపిక తల్లి అక్కడికక్కడే చనిపోగా ఆసుపత్రికి వెళ్లే మార్గ మధ్యంలో దీపిక తండ్రి శ్రీను మృతి చెందాడు. తీవ్ర గాయాలైన దీపిక, మదన్ లను తండావాసులు ఆసుపత్రికి తరలించి సకాలంలో చికిత్స అందించడంతో వారిరువురూ ప్రాణాలు నిలుపుకున్నారు. ఈ స్వైర విహారంలో నిందితుడు నాగరాజు అడ్డు వచ్చిన తండావాసులను బెదిరిస్తూ పారిపోయి తాను కూడా ఆత్మహత్యకు పాల్పడడం కోసం చేయి కోసుకొని ఆ తర్వాత తన భార్య దీపిక మరణించలేదని విషయం గుర్తుకొచ్చి అక్కడ నుండి పారిపోయి కుటుంబ బంధువుల ఇళ్లలో తల దాచుకోగా పోలీసులకు పట్టుబడ్డాడు. నిందితునిపై హత్య, హత్య ప్రయత్నం తదితర క్రిమినల్ కేసులు నమోదు చేయగా, అప్పటి సీఐ చంద్రమోహన్ పర్యవేక్షణలో దర్యాప్తు చేశారు, ఆ తదుపరి బాధ్యతలు చేపట్టిన నెక్కొండ సీఐ శ్రీనివాస్ ఈ కేసులో పూర్తి సాక్షాదారాలతో నిందితునికి వ్యతిరేకంగా చార్జిషీటు దాఖలు చేశారు. ఈ కేసులో బాధితుల పక్షాన స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బృందా దేవి వాదించారు. సాక్ష్యాదారాలు, వాదనలు పరిశీలించిన న్యాయమూర్తి జె.మైత్రేయి, నిందితుడు మేకల నాగరాజు నేరపూరిత హత్యాకాండ అత్యంత పాశవికమైనదని, ఇటువంటి నిందితులకు జీవించే హక్కు లేదని, నిందితున్ని మరణించే వరకు మెడకు ఉరివేసి శిక్ష అమలు పరచాలని తమ తీర్పులో పేర్కొన్నారు. ఈ కేసులో లైసెన్ ఆఫీసర్ హరికృష్ణ పర్యవేక్షణలో కోర్టు డ్యూటీ ఆఫీసర్ టి.సురేందర్ సాక్షులను, ఆధారాలను కోర్టు ముందు ప్రవేశపెట్టారు.

# జిల్లాలో రికార్డ్ స్థాయిలో మొక్కజొన్న కొనుగోళ్లు



ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేసి పర్యవేక్షణ–మహబూబాబాద్ జిల్లాకలెక్టర్ స్నేహశబరీష్ముద్రప్రతినిధి, మహబూబాబాద్:గత వారం రోజుల నుండి జిల్లాలో రికార్డు స్థాయిలో మొక్కజొన్న కొనుగోళ్ల నిర్వహణలో మహబూబాబాద్ జిల్లాలో రికార్డు స్థాయిలో జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్ గురువారం తెలిపారు. జిల్లా లక్ష్యం 1,37,910 మెట్రిక్ టన్నులు కాగా, ఈరోజు వరకు మొత్తం 90,220.45 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న సేకరణ జరిగింది. అందులో 84,379.25 మెట్రిక్ టన్నులు గోదాములకు తరలించబడగా, ఇంకా 5,841.20 మెట్రిక్ టన్నులు గోదాములకు తరలించడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈరోజు 4,124.700 మెట్రిక్ టన్నుల మక్కజొన్నను, అనగా 82,494 బస్తాలను గోదాములకు తరలించటం జరిగిందని, ప్రతిరోజు 25 కేంద్రాల నుండి 300 నుండి 450 ట్రాక్టర్ల ద్వారా ధాన్యాన్ని తరలించడం కోసం ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు చేసి ప్రతి గంటకి నివేదికలు తెప్పించుకొని ఎక్కడ ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఇందుకోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి దాని ద్వారా పర్యవేక్షణ చేయడం జరుగుతుందని, తద్వారా మార్క్ ఫేడ్, రెవెన్యూ, సహకార వ్యవసాయ అన్ని విభాగాల సమన్వయంతో జిల్లా లక్ష్యాన్ని అతి త్వరలోనే పూర్తి చేయడానికి సిద్ధంగా ఉన్నామని కలెక్టర్ స్నేహశబరీష్ తెలిపారు.

# దుర్గమాత పండుగను ఘనంగా నిర్వహించాలి

**మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవి కుమార్**



**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** రాయగిరిలో జూన్ 2న జరిగే దుర్గమాత పండుగ ను ఘనంగా నిర్వహించాలని మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవి కుమార్ అన్నారు. గురువారం దుర్గమాత పండుగ సందర్భంగా జరుగుతున్న పనులను పర్యవేక్షించిన ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై అనిల్ కుమార్, మున్సిపల్ ఏఈ సురేష్, కౌన్సిలర్ పాల్తీయ వెంకటేష్, కో ఆప్షన్ సభ్యుడు పల్లెర్ల యాదగిరి, దాసరి పండు, అవిశెట్టి పాండు, ఔశెట్టి మల్లేష్, సుధ గాని మధు, సామల రవీందర్, మంద రఘుమారెడ్డి, బత్తిని జితేందర్, నర్రా శేఖర్, చింతల మల్లేష్, ఈదులకంటి మల్లేష్ పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో ఖాళీలు భర్తీ చేయాలి




**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** భువనగిరి మున్సిపాలిటీలో ఖాళీగా ఉన్న 15 ఔట్సోర్సింగ్ ఉద్యోగుల స్థానాలను వెంటనే భర్తీ చేయాలని కాంగ్రెస్ నాయకులు చల్లగురుగుల రాజబాబు ఎండి షఫిక్అహ్మద్ గురువారం రాష్ట్ర పురపాలక శాఖ కమిషనర్ ను హైదరాబాదులో కలిసి వినతి పత్రం అందజేశారు.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
22.05.2026 శుక్రవారం, హైదరాబాద్
www.mudranews.in | @mudranews



**మట్టి కుండ నీటిని అలవాటు చేసుకోండి**

దాహం తీర్చుకోవడానికి ఫ్రిజ్ నీటికి బదులు మట్టి కుండలో ఉంచిన నీటిని తాగడం ఉత్తమం. ఇది నీటిని సహజంగా చల్లబరచడమే కాకుండా శరీరానికి అవసరమైన ఖనిజాలను అందించి ఆరోగ్యంగా ఉంచుతుంది.





## రైతులు చనిపోయినా పట్టించుకోని ప్రభుత్వం

- మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి

**ముద్ర ప్రతినిధి, మెదక్ :**

రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం . పద్మ దేవేందర్ రెడ్డి విమర్శించారు. చిన్న శంకరంపేట్ మండలం అంబాజీపేట గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం మండల నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...ధాన్యం కొనుగోళ్లు ఆలస్యం కావడంతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అప్పులు ఎలా తీర్చాలో తెలియక మన స్తాపానికి గురైన రైతు రాజయ్య ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందని మండిపడ్డారు. వడ్లు కొనుగోలు చేసి సమయానికి మిల్లులకు తరలించకపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. లారీలు సమయానికి రాకపోవడంతో కొనుగోలు ప్రక్రియ నిలిచిపోతుందని, అధికారులు సరైన సమన్వయం చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. రైతులు రోడ్లెక్కి ధర్నాలు చేసినా ప్రభుత్వం స్పందించలేదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వెంటనే ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని డిమాండ్ చేశారు. రైతులను ఆదుకునేలా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా కోరారు. వెంట శంకరంపేట్ మండల పార్టీ అధ్యక్షులు పట్లోరి రాజు, గవ్వలపల్లి సర్పంచ్ సిద్ధి రాములు, మాజీ వైస్ ఎంపీపీ సత్యగౌడ్, మాజీ సర్పంచులు పోచయ్య, దయానంద్, నాయకులు ప్రభాకర్, పడాల శ్రీనివాస్, మహేష్, కొమురయ్య, మల్లుపల్లి సర్పంచ్ నరేష్, రైతులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలి

- రాజకీయ పార్టీలు సహకరించాలి : కలెక్టర్ ప్రతీక్ జైన్

**ముద్ర ప్రతినిధి, సంగారెడ్డి :**



జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ కోరారు. ఎలాంటి తప్పులు లేని, అత్యంత పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపకల్పనే జిల్లా యంత్రాంగం, రాజకీయ పార్టీల ప్రధాన లక్ష్యంగా ఉండాలని ఆయన అన్నారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ కార్యక్రమంపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఓటర్ జాబితా సవరణకు సంబంధించిన వివిధ దశలను నిర్ణీత షెడ్యూల్ ప్రకారం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.అన్ని రాజకీయ పార్టీలు తక్షణమే అన్ని నియోజకవర్గాలలో బూత్ లెవల్ ఏజెంట్లను నియమించుకోవాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం ద్వారా ప్రజాస్వామ్య బలోపేతంలో భాగస్వాములు కావాలని, అధికారులు మరియు రాజకీయ పార్టీల ప్రతినిధులు నిరంతరం సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు ఈ సమావేశంలో సంగారెడ్డి తహసిల్దార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగపు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్



**ముద్ర ప్రతినిధి, సిద్దిపేట :**

రైతులు పండించిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని, ఎక్కడా ఎలాంటి ఆలస్యం జరగకుండా చూడాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్, అధికారులను, రైస్ మిల్లర్లను ఆదేశించారు. గురువారం పోలీస్ కమిషనర్ మీర్దొడ్డి మండలం మోతె గ్రామంలోని భారతి రైస్ మిల్, భూంపల్లి మండలం పరిధిలోని సోమనాథ్ ఇండస్ట్రీస్ లను ఆకస్మికంగా సందర్శించారు. మిల్లుల్లో ధాన్యం దిగుమతి, మిల్లింగ్ ప్రక్రియ జరుగుతున్న తీరును ఆమె స్వయంగా పరిశీలించారు. అనంతరం మీర్దొడ్డి మండలంలోని రుద్రారం గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని సిపి సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో ఉన్న రైతులతో ఆమె నేరుగా మాట్లాడారు. ధాన్యం అమ్మకాల్లో వారికి ఎదురవుతున్న సమస్యలను రవాణా సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు.ధాన్యం కొనుగోళ్ల వేగాన్ని పెంచేలా సిపి రష్మి పెరుమాళ్ గారు రైస్ మిల్లుల యజమానులతో మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చే లోడ్‌లను వెంటనే అన్‌లోడ్ చేసుకోవాలని, "ధాన్యం లోడింగ్ అన్లోడింగ్ ప్రక్రియ మధ్యరింత మెరుగైన సమన్వయం ఉండాలి" అని స్పష్టం చేశారు. మిల్లుల వద్ద లారీల నిలిపివేత లేకుండా చూసుకోవాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మిల్లింగ్ ప్రక్రియను సజావుగా సాగించాలని మిల్లర్లను ఆదేశించారు. శాంతిభద్రతల పరంగా కొనుగోళ్ల నిర్వహణలో పోలీస్ శాఖ తరఫున పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు.

## ప్రభుత్వ బడుల్లో అడ్మిషన్లు పెంచాలి

**ముద్ర, కోరుట్ల:**

బడి బాట కార్యక్రమంలో భాగంగా రానున్న విద్యా సంవత్సరానికి సంబంధించిన కొత్త అడ్మిషన్లపై అవగాహన కల్పిస్తూ పాఠశాలలో అంగన్‌వాడీ టీచర్లు, మదర్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం, బ్రేక్‌ఫాస్ట్, డిజిటల్ తరగతులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఎస్. హిమగిరి, అన్నం లక్ష్మి, కె. ప్రసన్న లక్ష్మి, ఎన్. మంజుల, ఆర్. రాజమణి, టీ. స్వప్న, ఎం. పద్మ, డి. సునీత, ఆర్. రాజా కరుణతో పాటు మదర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పర్యాటక అందాలను విశ్వవ్యాప్తం చేయాలి

- కలెక్టర్ ప్రతిమా సింగ్

**ముద్ర ప్రతినిధి, మెదక్ :**

ఇన్‌ఫ్లుయెన్సర్లు రీల్స్‌తో మెదక్ జిల్లా పర్యాటక అందాలను విశ్వవ్యాప్తం చేయాలని, లోకల్ టు గ్లోబల్‌గా మెదక్ జిల్లా ఘన కీర్తిని ప్రపంచానికి పరిచయం చేయాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ పిలుపునిచ్చారు.

గురువారం మెదక్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ' ఇన్‌ఫ్లుయెన్సర్ రీల్స్ కాంపిటీషన్ పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మెదక్ జిల్లా టూరిజంను ప్రపంచానికి పరిచయం చేసేందుకు నిర్వహిస్తున్న ఈ కాంపిటీషన్‌పై ఇన్‌ఫ్లుయెన్సర్లు, మీడియా ప్రతినిధులు, సోషల్ మీడియా హ్యాండ్లర్లతో కలెక్టర్ చర్చించారు. రీల్స్ కాంపిటీషన్ విధివిధానాలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియ, బహుమతుల వివరాలు తదితర అంశాలను వారికి వివరించారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో పర్యాటక వారోత్సవాలలో భాగంగా మొదటిసారిగా వినూత్న పద్ధతిలో మెదక్ జిల్లాలోని అనేక పర్యాటక ప్రాంతాలకు బ్రాండింగ్ కలిగించే విధంగా ఇన్‌ఫ్లుయెన్సర్ రీల్స్ కాంపిటీషన్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మెదక్ జిల్లా పర్యాటక ప్రాంతాలపై 4కే వీడియో క్వాలిటీతో రీల్స్ సమర్పించాల్సి ఉంటుందని, ఆసక్తి కలవారు తమ వీడియోలను ఈనెల 30 సాయంత్రం 5 గంటల వరకు జిల్లా పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో సమర్పించవచ్చని, ఆన్‌లైన్ విధానంలో డీపీఆర్‌ఓ రాజు 9949922291, ఏపీఆర్‌ఓ బాబు 9701306838 నంబర్లకు వాట్సాప్ ద్వారా పంపించవచ్చని పేర్కొన్నారు. పోటీలలో గెలుపొందిన వారికి జూన్ 2వ తేదీన నగదు ప్రోత్సాహకాలు అందించబడుతుందన్నారు. మెదక్ జిల్లాలో ఆధ్యాత్మిక దేవాలయాలు, ప్రకృతి పర్యాటక కేంద్రాలు, జలపాతాలు, అభయారణ్య అందాలు, గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు కలగలిసి అనేక పర్యాటక ప్రాంతాలు ప్రకృతి వైవిధ్యభరితంగా నెలవై ఉన్నాయని పేర్కొన్నారు. జూన్ మాసం నుంచి పర్యాటక ప్రాంతాలకు ఎక్కువ సంఖ్యలో పర్యాటకులు వచ్చే అవకాశం ఉంటుందని, వారందరికీ మెదక్ జిల్లా సాదర ఆహ్వానం పలుకుతుందన్నారు. రీల్స్ కాంపిటీషన్ ద్వారా మెదక్ జిల్లా పర్యాటక ప్రాంతాలకు మంచి బ్రాండింగ్ వచ్చే విధంగా పూర్తి వివరాలతో, పర్యాటకులను ఆకట్టుకునే విధంగా రీల్స్‌ను రూపొందించాలన్నారు. పర్యాటక దినోత్సవ టూరిస్ట్ గైడ్ పోస్టర్ను ఆవిష్కరించారు.

టూరిస్ట్ గైడ్ కోసం దరఖాస్తులు కోరుతున్నట్లు అట్టి దరఖాస్తులను నిబంధనలు మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, ప్రొఫెసర్ అర్జున్ రావు కుతాడి, డైరెక్టర్, పురావస్తు, మ్యూజియంల విభాగం డా. పి. నాగరాజు, ఎన్. నరసింగ్, డిపిఆర్ఓ రామచంద్ర రాజు, యువజన క్రీడల నిర్వహణ అధికారి రమేష్, యూట్యూబర్స్ తదితరులు పాల్గొన్నారు.




# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి నివాళులు



**ముద్ర ప్రతినిధి, మెదక్ :**

మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ కానుగు రాధికా భూపతి రాజు మాట్లాడుతూ...40 సంవత్సరాల చిన్న వయసులోనే భారత ప్రధానిగా బాధ్యతలు చేపట్టి దేశాన్ని ఆధునిక భారతదేశ వైపు నడిపించిన దూరదృష్టి గల నాయకుడు రాజీవ్ గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, పట్టణ పార్టీ అధ్యక్షులు మందుగుల గంగాధర్,,నాయకులు కానుగు భూపతి రాజు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్, సయ్యద్ ఉమర్, బుడ్డ రాజు, పిల్లి కొట్టాల నాగరాజు, దేవుల నాయక్, బాలరాజు యాదవ్, ఎండి ముజామిల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

**పట్టణ అధ్యక్షుడికి సన్మానం..**

మెదక్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మందుగుల గంగాధర్ నియమించినందున మెదక్ మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక భూపతిరాజు, వైస్ చైర్మన్ దొంతి నరేష్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు, మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, మెదక్ శాసనసభ్యులు రోహిత్ నాయకత్వంలో మెదక్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్, భూపతి రాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**సంగారెడ్డిలో..**

**ముద్ర ప్రతినిధి, సంగారెడ్డి :**

దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హయాంలో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నట్టు *పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాకూరి వెంకటేశం కొనియాడారు ఈ సందర్భంగా జోగిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వర్గీయ రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం జరిగిన సమావేశంలో మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ దేశ భవిష్యత్తు కోసం రాజీవ్ గాంధీ నాటిన మొక్కలు ఈరోజు మహావృక్షాలుగా ఫలాలు అందిస్తున్నాయి అన్నారు ఆయన దూర దృష్టితో సైన్స్ అండ్ టెక్నాలజీ రంగాన్ని అధిక ప్రాధాన్యత ఇచ్చి దేశంలో కంప్యూటర్ యుగానికి నాంది పలికారు ఆయన హయంలోని పరిశ్రమలకు రాయితీలు ఇచ్చారు పంచాయతీరాజ్ వ్యవస్థను పటిష్టం చేసి గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించారు దేశ రాజకీయాలోకి యువత రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చిట్టి బాబు,, మాజీ చైర్మన్ జి మల్లయ్య, కౌన్సిలర్స్ రామకృష్ణ, ప్రదీప్ గౌడ్, పైతర దుర్గేష్, బేగాని అనిల్,సైలాన్, ఆల్లే శ్రీకాంత్, మాజీ కౌన్సిలర్స్ శరత్ బాబు, తుపాకుల సునీల్, రంగ సురేష్, ఆత్మ కమిటీ సభ్యులు చిట్యాల మధు, యాదయ్య, నాయకులు దాకూరి శ్రీనివాస్ గుర్రం కృష్ణ ఆకుల నందు, బండల సంతోష్ కో ఆప్షన్ నెంబర్ మహమ్మద్ జీషాన్ పెద్ద ఎత్తున నాయకులు పాల్గొన్నారు.



# తాళం వేసిన ఇంట్లో చోరీ

- 48 గంటల్లో నిందితున్ని పట్టుకున్న పోలీసులు
- బైక్, నగదు, సెల్ ఫోన్ స్వాధీనం

**ముద్ర, కోరుట్ల :**

కోరుట్ల మండలంలోని మాదాపూర్ గ్రామంలో తమ్మిశెట్టి శ్రీను అనే వ్యక్తి ఇంట్లో ఆదివారం రోజు దొంగలు పడి బీరువాలోనీ నగదు దొంగిలించారు. 48 గంటల్లోనే ఛేదించిన పోలీసులు నిందితున్ని పట్టుకుని బైక్, నగదు, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ వివరాలను వెల్లడించారు. కోరుట్ల మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన తమ్మిశెట్టి శ్రీను అనే వ్యక్తి ఈ తన కుటుంబ సభ్యులతో కలిసి తన స్వగ్రామమైన ప్రకాశం జిల్లాలోని తన బంధువుల పెళ్ళికి వెళ్లి తిరిగి 17వ తారీకు రోజున ఇంటికి రాగా తాను ఉంటున్న ఇంటి తాళం పగలగొట్టి ఉంది. లోపలికి వెళ్ళి చూడగా బీరువాలో దాచిపెట్టుకున్న 4 లక్షల రూపాయల డబ్బులు, 20 వేల రూపాయల సెల్ఫోన్ ని ఎవరో గుర్తుతెలియని దొంగలు దొంగిలించుకుని పోయారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అట్టి కేసు దర్యాప్తు స్వీకరించిన సిఐ కే. లక్ష్మీనారాయణ ఒక బృందాన్ని ఎస్సై కోరుట్ల ఏం. చిరంజీవి, ఇద్దరు కానిస్టేబుల్ తో ఏర్పాటు చేసి దాదాపు 48 గంటలు నిర్విరామంగా శ్రమించి పట్టుకున్నారు. నిందితుడు నాగర్ కర్నూల్ వ్యక్తిగా గుర్తించారు. నిందితుడు గతంలో ఫిర్యాదు తమ్మిశెట్టి శ్రీను దగ్గర పనిచేసినటు వంటి వ్యక్తిగా గుర్తించారు. తన స్నేహితుడు వారం రోజుల క్రితం బైకు కొన్నాడని తాను కూడా ఎలాగైనా బైక్ కొనాలని ఉద్దేశించుకుని జల్సాల కోసం ఈ దొంగతనం చేసినట్లుగా గుర్తించారు. గురువారం రోజు నిందితుని పట్టుకొని దొంగిలించిన డబ్బులతో కొన్న లక్ష 65, వేల బైక్, లక్ష 80 వేల నగదు ఒక సెల్ ఫోను స్వాధీనపరచుకొని నిందితుడిని జైలు కీ పంపించడం జరిగింది. కేసులొ చాకచక్యంగా పని చేసిన పురుషోత్తం, గట్టు శ్రీను లను డీఎస్పీ రాములు నగదు రివార్డ్ తో అభినందించారు. కేసు ను చెందించడం లొ కష్టపడినా సిఐ లక్ష్మీనారాయణ, ఎస్సై చిరంజీవి లను అభినందిచారు.



## అవయవ దానంతో ఐదుగురికి పునర్జన్మ



**ముద్ర ప్రతినిధి సంగారెడ్డి :**

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ... మృతి చెందిన సత్యనారాయణ తన అవయవాలను దానం చేసి ఐదుగురికి పునర్జన్మ ను ప్రసాదించారు. వివరాల్లోకి వెళితే... మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలం ముప్పారం గ్రామానికి చెందిన సత్యనారాయణ (39) అదే గ్రామానికి చెందిన షరీఫ్ తో కలిసి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో సదాశివపేట సమీపంలో వెనకాల నుంచి కారు ఢీ కొట్టింది. వీరికి తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్ హాస్పిటల్ కి తరలించారు. సత్యనారాయణ తలకు బలమైన గాయం అయ్యి రెండు రోజులు చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు.సత్యనారాయణ మృతితో కుటుంబ సభ్యులు పుట్టేడు దుఃఖంలో ఉండి కూడా అవయవాలను దానం చేసి ఐదుమంది ప్రాణాలను కాపాడారు. అవయవ దాత సత్యనారాయణ ను ఆసుపత్రి వైద్య సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు.

## కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి

**ముద్ర, కోరుట్ల;**

కథలాపూర్ మండలంలోని అన్నీ గ్రామాల్లో వడ్లు తొందర కొనుగోలు చేయాలని, అలాగే రైతులకు వడ్ల కొనుగోలు కేంద్రంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని, రైతులకు పండించిన ధాన్యం తరుగుతెమతో జరుగుతున్న దోపిడిని అరికట్టాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పిలుపుమేరకు తహసీల్దార్ కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్యాల మారుతి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు కంటే సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి నరెడ్ల రవి, సీనియర్ నాయకులు గాందరి శ్రీనివాస్, కల్లెడ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పంట వ్యర్థాలను కాల్చవద్దు

**ముద్ర, కోరుట్ల;**

కథలాపూర్ మండలంలోని రైతులు వేసవికాలంలో పొలాల వరి కొయ్యలకు, వ్యర్థాలకు నిప్పు పెట్టడం వలన ఇతర రైతులకు చెందిన పైపులు, సర్వీస్ వైర్లు, మోటార్స్ కాలిపోవడంతోపాటు ఇతర తోటలకు మంటలు వ్యాపించి వేల రూపాయల నష్టం కలిగిస్తుందని కథలాపూర్ ఎస్సై రవి కిరణ్ అన్నారు. రైతులు పంట పొలాలకు నిప్పు అంటించకుండ వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి అక్కడ ఉన్న ఎండు గడ్డిని ఎలా తీసివేయాలో, ఏం చేయాలో తెలుసుకొని శాస్త్రీయ పద్ధతులను అవలంబించాలని సూచించారు. ఇకముందు ఎవరైనా వరి పొలాలకు నిప్పు అంటిస్తే వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

Printed and published by Executive Director Aliminati Indra Reddy, on behalf of M/s Networth Media Private Limited. Printed at Colour Dot Graphics, Ali cafe X Road, Amberpet, Hyderabad500013.Published at H. No. 63569/2, unit 4A Fourth Floor, Kamadhenu, Rockdale compound, Somajiguda, Hyderabad500082. Editor: Y. Narender Reddy. RNI No: TELTEL/2013/50413. email: mudradaily@gmail.com